

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 265 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 21, ఆగస్టు 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# శిథిలావస్థలో.. సీసీ కెమెరాలు



ప్రజారక్షణకు విఘాతం కల్పించబడుతున్నాయి

సీసీ కెమెరాల లోటు నేరగాళ్లను పట్టుకునే చోట స్పష్టంగా కనిపిస్తుంది

అధిక వర్షపాతానికి ఆగమైన సీసీ కెమెరాలు

ప్రధాన రద్దీ ప్రాంతాల్లో మూసుకుపోయిన సీసీ కెమెరాలు

ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం చెదిరిపోతున్న సీసీ కెమెరాలు

ప్రైవేట్ వ్యాపారాల కోసం మాత్రం భద్రంగా ఉంచబడుతున్నాయి

భూకబ్జాలు కొనసాగించడం కోసం ప్రత్యేక సీసీ కెమెరాలు బిగించుకుంటున్నారు

ప్రజారక్షణ కోసం సగభాగం సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయి

తెలుగు రాష్ట్రాల్లో భూకబ్జాలు పెట్రేగిపోవడానికి సీసీ కెమెరాలే కారణం

బస్టాండ్స్ రైల్వే స్టేషన్లలో బిగించబడిన అరకోర సీసీ కెమెరాలు

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

వరుసగా కురుస్తున్న వర్షాలతో తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో అమరుచబడిన సీసీ కెమెరాలు శిథిలావస్థలో పడ్డాయని డాక్టర్ బరిగెల శివ చెప్పారు. ప్రజా రక్షణ కోసం విఘాతం కల్పించబడకుండా సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. కరుడుగట్టిన నేరస్తులను తీవ్రవాదులను అంతర్జాతీయ దొంగలను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయన్నారు. కొన్ని ప్రధాన ప్రాంతాలలో నేటికీ సీసీ కెమెరాలు అమర్చబడకపోవడం దురదృష్టకరమన్నారు. ఎక్కడ చూసినా సీసీ కెమెరాలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎక్కువగా అమర్చే ఆనవాయితీలు కలవన్నారు. ఏ జిల్లాలో చూసిన బ్లూ కోర్ట్ పెట్రోలింగ్ పోలీస్ అధికారులు పాయింట్స్ ఏర్పాటు చేసుకొని ప్రజారక్షణ కోసం విస్తృతంగా తిరుగుతున్న సందర్భంలో ఆయా పెట్రోలింగ్ పాయింట్స్ వద్ద ఏర్పాటు చేయబడిన సీసీ కెమెరాలను నకిలీ గాల్లు

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్







## రాజీవ్‌కు సిఎం తదితరుల నివాళి

హైదరాబాద్,ఆగష్టు20(జై భీమ్ న్యూస్) : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా... సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళతామని, రాహుల్‌ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, మండలి ఛీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



## 33 జిల్లాలకు 700 కోట్ల రోడ్ల ప్రతిపాదనలు

గురుకులాల సమస్యల పరిష్కారానికి హామీ

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మరో కీలక అధ్యాయాన్ని రాసినట్టుగా,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పెద్ద ఎత్తున ప్రతిపాదనలు ప్రకటించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని 33 జిల్లాలకు 700 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణానికి ప్రతి పాదనలు పంపించామని తెలిపారు. తండాలు, గుడాలు, పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పించే పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని స్పష్టం చేశారు. "రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇంత భారీ స్థాయిలో నిధుల ప్రతిపాదనలు ఇప్పటివరకు జరగలేదు. త్వరలోనే పనుల అనుమతులు, జీవోలు విడుదల అవుతాయి" అని మంత్రి స్పష్టం చేశారు.




**గురుకులాల సమస్యలపై మంత్రి ఫోకస్..**

ఎస్సీ,ఎస్టీ గురుకులాల్లో భోజన సమస్యలు తలెత్తుతున్నాయని అంగీకరించిన మంత్రి, వాటిని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. "అల్యూమినియం పాత్రల్లో వంట చేయడం వల్ల విద్యార్థుల ఆరోగ్యానికి హాని కలుగుతోంది. ఇకపై ఆ పరిస్థితి మారుతుంది. విద్యార్థుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది" అని అన్నారు.

## హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు

అభివృద్దిని కొనసాగించాలన్నదే మా పట్టుదల

మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం

మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం

ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్

3

## బతుకమ్మకుంట సుందరంగా మారాలి

త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్న హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్

5



## ఢిల్లీలో అనూహ్య ఘటన

సిఎంకు వినతిపత్రం ఇచ్చినట్లే ఇచ్చి దాడి

సిఎం రేఖాగుప్తా చెంపపై కొట్టినయువకుడు

దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సిఎం అతిషి

3

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# శిథిలావస్థలో సీసీ కెమెరాలు

మొదటి పేజీ తరువాయి

విరగ్గొడుతూ,వంచేస్తూ,వాళ్ళ ఆగడాలకు ఆనవాళ్లు లేకుండా పోలీస్ శాఖనే బోల్తా కొట్టిస్తున్నారన్నారు.సీసీ కెమెరాలు తొలగించడం సీసీ కెమెరాలు వంచేయడం చూస్తుంటే 'నకిలీ గారు ఆగడాలు ఎంత దారుణంగా పెరిగిపోయ్యాయో అర్థం చేసుకోవాలన్నారు.సామాన్యుల వాహనాలను లొకేషన్స్ పెట్టుకొని వెతుక్కుంటూ వచ్చి చాలాన్లను కొడుతున్న అధికారులకు బ్రాండ్ షాపుల వద్ద బారులు తీరుతూ నడిరోడ్డుపై గంటలకు గంటలుగా వాహనాలను నిలుపుతున్న వాళ్లపై కనీసపు చర్యలు చేపట్టడం లేదన్నారు.దాబాల కాడ బ్రాండ్ షాపుల కాడనైతే చెప్పవశపడడం లేదన్నారు.దాబాల కాడ రాత్రి సమయాల్లో సీసీ కెమెరాల కనులు తప్పి ప్రైవేటు దందా నడిపిస్తున్న వ్యాపారస్తులు సీసీ కెమెరాలలో చిక్క పడకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటూ రహస్య వ్యాపారాలను చేస్తున్నారన్నారు.చిన్న చిన్న టిఫిన్ సెంటర్స్ కాడ కట్టుదిట్టంగా వ్యవహరిస్తున్న పోలీసు అధికారులు దాబాల కాడ బ్రాండ్ షాపుల కాడ వాళ్ళ నిజాయితీని కనపరచడంలో చర్యలు చేపట్టడంలో పూర్తిస్థాయిలో విఫలమైపోతున్నరన్నారు.సమయాలకు మించి మధ్య రాత్రి వేళ బ్రాండ్ షాపులు దాబాలు తెరుస్తూ వ్యాపారం చేస్తుండగా అయా సీసీ కెమెరాలలో అధికారులకు ఎందుకు కనిపించడం లేదన్నారు.తెలుగు రాష్ట్రాలలో ఎక్కువగా భూకబ్జాలు జరగడానికి ప్రధాన కారణం కబ్జాదారులు అమర్చుకుంటున్న సీసీ కెమెరాలే నని అన్నారు.కబ్జాలు కొనసాగించడం కోసం పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తూ తప్పుడు పత్రాలను సృష్టించుకొని ఎలాగైనా కబ్జాలు చేయాలని భూకబ్జాల ముఠాలు పట్టాదారులను పతనం చేయడం కోసం భూ కబ్జాలు కొనసాగిస్తున్న స్థలాలలో నలువైపులా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని పలు విధాల భయాందోళనలను సృష్టిస్తూ కబ్జాలు చేస్తున్నారన్నారు.గతంలో భూకబ్జాలు కొనసాగించే కాడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే చట్టరీత్య నేరంగా భావించి తొక్కి బొక్కలు వేసేవారన్నారు.కానీ నేటి దినాల్లో ఎక్కడ కబ్జాలు చేయవలసి వచ్చిన ముందస్తుగా పోలీసులను మేనేజ్ చేసుకుని తదుపరి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని పగలు రాత్రులు అక్రమంగా పనులు చేస్తూ కబ్జాల పరంపరను కొనసాగిస్తున్నారన్నారు. భూకబ్జాల కాడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని కబ్జాలు చేసుకోమని సలహాలిస్తున్న పోలీసులపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు.కబ్జాల కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న భూకబ్జాదారులు ముందస్తుగా పోలీసుల అనుమతులు తీసుకుంటేే తప్ప సీసీ కెమెరాలు బిగించుకోవడానికి ఆస్కారం లేకుండా చేయాలన్నారు.ప్రాపర్టీ ఆఫ్ ఫిజికల్ ప్రొటెక్షన్ ఆఫ్ యాక్ట్ 1994, ప్రిజర్వేషన్ ,ప్రొటెక్షన్ అండ్ అజెంషన్ ఆఫ్ యాక్ట్ 1958 ప్రకారం భూ హక్కుదారుడు భూమిని కాపాడుకోవడానికి ఎన్ని ప్రయత్నాలైనా చేయొచ్చన్నారు.భూతగాదాలను సివిల్ తగాదాలను క్రిమినల్ తగాదాలుగా మలచడం కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నూతన పందాలో కబ్జాలు కొనసాగిస్తున్న భూకబ్జాదారులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు.సామాన్య భూ భూహక్కుదారులను వాళ్ల వాళ్ల భూములను కబ్జాలు పెట్టడం కోసం వాళ్ళ హక్కులను హారించి వేస్తూ సామాన్యుల పాలిట శాపంగా మారుస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని యదేచ్ఛగా కబ్జాలు కొనసాగిస్తున్నారన్నారు.బస్టాండ్స్ రైల్వే స్టేషన్లలో ఎక్కువ శాతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల దొంగతనాలు ఎక్కువగా జరిగే ఆస్కారం ఉందన్నారు.పోలీస్ పికెటింగ్ నిర్వహిస్తున్న ప్రతి ప్రాంతంలో నిర్మించబడిన సీసీ కెమెరాలు అన్ని మూసివేయబడినాయన్నారు.కొన్ని ప్రాంతాల్లో కాలనీవాసులు స్వచ్ఛందంగా చందాలు వేసుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోగా భూకబ్జాదారులు అసాంఘిక శక్తులు అప్పటికప్పుడే సీసీ కెమెరాలు తొలగించి చట్ట విరుద్ధమైన కార్యక్రమాలకు పాల్పడడం కోసం పోలీసుల కనులు కప్పి చలామణి చేస్తున్నారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అసాంఘిక స్థావరాలలో ఎక్కడ మచ్చుకు కానరాని సీసీ కెమెరాలను పరిశీలిస్తుంటే సంఘవిద్రోహశక్తుల ఆగడాలకు అంతులేకుండా పోతుందన్నారు.పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్స్ లలో భద్రపరచబడుతున్న సీసీ కెమెరాలు పని చేస్తున్నవి ఎన్నో పనిచేయనివి ఎన్నో ఎప్పటికప్పుడు పరిశీలించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.ఎక్కువగా భూకబ్జాదారుల స్వప్రయోజనాలను బలపరచడానికి పోలీసులే దగ్గరుండి సీసీ కెమెరాలు అమరుస్తున్నారన్నారు. చిన్నబోయిన సీసీ కెమెరాల సంగతేందంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు.పోలీసులు ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలనే తొలగించే స్థాయికి అసాంఘిక శక్తులు పెరిగిపోయారంటే ప్రజాస్వామ్యం ఎంత ఇబ్బందుల్లోకి నెట్టివేయబడుతుందో అర్థం చేసుకోవాలన్నారు.ఒక్క సీసీ కెమెరా 100 మందితో సమానమని పెద్దలు అంటుండగా ఎంతటి శక్తులైన చీకటి కోణంలో వెలుగు కోణంలో రహస్య కోణంలో పకడ్బందీగా పట్టించగల శక్తి కేవలం సీసీ కెమెరాలకే కలదన్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ వాళ్ల పరిధి ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పనిచేస్తున్న లేదా వాటి అన్నిటిని పరిశీలిస్తున్నారా లేదా చూసుకోవాలన్నారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయం ముందు,ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో అనుకున్న విధంగా ఏర్పాటు చేయబడిన సీసీ కెమెరాలు ఉంటున్నప్పటికిని అధికారులకు అనుకూలత లేని చోట సీసీ కెమెరాలు ఏర్పాటు తొలగించి,అవసరమైన చోట మాత్రమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ కార్యాలయాలను వ్యాపారాలకు వాడుకుంటూ ప్రభుత్వ అధికారులు ఆగడాలను ప్రశ్నిస్తున్న వ్యక్తులపై సీసీ కెమెరాలు ఉన్నాయని బెదిరింపులకు పాల్పడుతూ కేసుల పాలు చేస్తున్నారన్నారు.చట్ట ప్రకారం సీసీ కెమెరాలు ఎవరు వాడాలి ఎందుకోసం వాడాలి అన్నది ఇటు సమాజానికి అటు ప్రభుత్వ వ్యవస్థలకు అధికారులకు ఏమాత్రం అంతుపడడం లేదన్నారు.పోలీస్ అధికారులు సీసీ కెమెరాలను అదుపులో పెట్టుకొని భూ కబ్జాదారుల ఉపయోగం కోసం సీసీ కెమెరాలను వాడకాలుగా పెట్టిస్తూ అడ్డొస్తున్న వాళ్లపై స్టేషన్లో అక్రమంగా కేసులు నమోదు చేస్తున్నారన్నారు.భూకబ్జాదారులే సిసి కెమెరాలు పెట్టుకుని భూములు కబ్జాలు చేస్తున్నాక సామాన్యులకు రక్షణ ఎలా లభిస్తుందన్నారు.ప్రైవేట్ హాస్టల్స్ ప్రభుత్వ హాస్టల్స్ ప్రాంతాలలో సీసీ కెమెరాలు పక్కాగా అమర్చి కొనసాగించాలన్నారు.ఓయో రూములు,రిసార్ట్స్,రేవ్ పార్టీలు నిర్వహించబడే ప్రాంతాలలో సీసీ కెమెరాలు పక్కాగా అమర్చబడాలన్నారు.ప్రభుత్వ వ్యవస్థలు ఎక్కువగా పతనం చేయడానికి అధికారులు లోలోపల సీసీ కెమెరాలు వాడుతున్నారన్నారు.ఏది ఏమైనా సీసీ కెమెరాల వాడకం సామాన్య ప్రజలకు ఎంతగా ఉపయోగపడుతుందో తెలియడం లేదు గాని అసాంఘిక శక్తులు ఆగడాలను భూకాబ్జాదారుల వ్యాపారాలను ప్రభుత్వ అధికారుల రహస్య దందాను కొనసాగించడానికి మాత్రం పక్కాగా ఉపయోగపడుతుందని అభివర్ణించారు.ప్రభుత్వం ప్రత్యేకంగా చొరవ చూపుతూ సీసీ కెమెరాలు కేవలం ప్రజారక్షణ కోసం మాత్రమే ఉపయోగించే విధంగా చర్యలు చేపట్టగలిగితే సామాన్య ప్రజలకు అనుకున్న స్థాయి కన్నా ఎక్కువగా రక్షణ లభిస్తుందన్నారు.కొంతమంది నకిలీ గాళ్ళు సామాన్యులను కేసుల్లో ఇరికించడానికి రహస్య సీసీ కెమెరాలను వాడుకుంటూ గొడవలు సృష్టిస్తూ స్టేషన్ల పాలు చేస్తూ కేసులు పెట్టిస్తున్న ఘటనలకు అంతులేకుండా పోతుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ప్రాంతంలో ఏర్పాటు చేయబడుతున్న సీసీ కెమెరాలాకు అవసరమైతే ప్రాంతాలవారీ ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి సీసీ కెమెరాల నిఘా నీడలో ప్రజారక్షణకు విఘాతం కలగకుండా ప్రజలకు అన్నివేళలా రక్షణ కల్పించబడే విధంగా చొరవ చూపించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.అధికారులు అవసరాలను బట్టి మనుషులను బట్టి సీసీ కెమెరాల వినియోగాలను కొనసాగిస్తున్నారని అలాంటి వాళ్లపై కఠినమైన చర్యలు తీసుకోబడాలన్నారు.

# నేడే జానపద జాతర పండుగ







**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో తెలంగాణ భాష సంస్కృతిక శాఖ, అంజలి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఫోక్ ఫెస్టివల్ సంబంధించి హనుమకొండ కాళోజీ కళాక్షేత్రంలో తెలంగాణ భాష సంస్కృతిక శాఖ, అంజలి మీడియా సంయుక్త ఆధ్వర్యంలో దివంగత కళా కారులు వరంగల్ శంకరన్న సారంగపాణి అన్న యాదిలో కళ ను బతికించడం కోసం కళకు వైభవం తేవడం కోసం కళాకారులను గుర్తించడం కళాకారులను ప్రోత్సహించడానికి ఈ వేదిక ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఉమ్మడి వరంగల్ కళాకారుల సమూహం, కవులు కళాకారులు జబర్దస్త్ టీం, వరంగల్ శీనన్న మిట్టపల్లి సురేందర్ గిద్దె రాంనర్సయ్య అనేక మంది ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. అంజలి మీడియా చైర్మన్ కామిశెట్టి రాజు పటేల్ మాట్లాడుతూ జానపద జాతర ఇది నిరంతర ప్రక్రియ, దివంగత కళాకారుల యాది నుండి మొదలు పెడుతున్నామని నెక్స్ట్ తరం కళాకారులకు అవకాశం ఇవ్వడానికి చేపడుతున్నామని, ఉమ్మడి వరంగల్ జిల్లా నలుమూలల నుండి కళాకారులు కవులు గాయకులు, కళాకారులు వచ్చి పాల్గొనాలని, ఈ వేదిక ఆట, మాట, పాటతో ఉత్సాహంగా ఉల్లాసంగా ముందుకు పోతుందని తెలిపారు. ఎటువంటి ఎంట్రీ ఫీజు గాని డొనేషన్ కానీ లేదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ బుచ్చన్న, ఎర్ర ప్రసన్న, రహిమదా, మౌనిక, కళాకారులు, గాయని గాయకులు పాల్గొన్నారు.

# ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

## 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
## ఎంపిలను అభినందించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్,ఆగస్ట్20(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష



కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-ందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

# సింహాచల కండ్రిగ గ్రామస్తుల భూ సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే బొజ్జల

## కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్




**జై భీమ్ (శ్రీకాళహస్తి – ప్రతినిధి):**

శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని ఇనగనూరు రెవెన్యూ గ్రామం సింహాచల కండ్రిగ గ్రామస్తుల భూ సమస్య పరిష్కారంకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సూచనలతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ చక్కని పరిష్కారం చూపారు. దీంతో ఆయన గ్రామ దళిత రైతులు అటు ఎమ్మెల్యేకి ఇటు జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విషయమై ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, డిఎఫ్ఓ వివేక్ శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొని రైతులతో ముఖాముఖి చర్చించి ఫారెస్ట్ భూముల్లో ఇచ్చిన భూములకు బదులు 90 మంది రైతులకు వేరే ప్రాంతంలో రెండు ఎకరాలు చొప్పున ఇస్తామని, అదేవిధంగా ఫారెస్ట్ భూముల్లో వచ్చే ఆదాయంలో ప్రతి నాలుగేళ్లకు ఒకసారి రెండు నుంచి సుమారు నాలుగు లక్షల రూపాయలు ఆయన రైతులకు ఇస్తామన్నారు. అందుకు రైతులు కూడా అంగీకరించ్చారు.ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్,టిడిపినాయకులు చెంచయ్య నాయుడు, తాటిపర్తి ఈశ్వర్ రెడ్డి, కామేష్ యాదవ్, అక్షింతల కృష్ణ యాదవ్, దుర్గా ప్రసాద్,తహసీల్దార్ జనార్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ కాంగ్రెస్ ముగింపు సమావేశానికి విశిష్ట అతిధులు రాక

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

మూడు రోజుల తెలంగాణా సైన్సు కాంగ్రెస్ :2025 సమావేశ ముగింపు సమావేశం ఆగష్టు 21 (గురువారం) సాయంత్రం 3.30 నిమిషాలకు విశ్వవిద్యాలయ ఆడిటోరియం లో నిర్వహిస్తునట్టు ఈ కార్యక్రమానికి అధ్యక్షులు గా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, ముఖ్య అతిధులు గా కడప, యోగివేమన విశ్వవిద్యాలయ పూర్వపు వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎ. రామచంద్రారెడ్డి, తెలంగాణా ప్రభుత్వ విద్యా శాఖా కార్యదర్శిని యోగితా రానా, ఐ.ఎ.ఎస్, గౌరవ అతిధులు గా తెలంగాణా సైన్సు అకాడమి చైర్మన్ ఆచార్య సి.హెచ్ మోహన్ రావు, కార్యదర్శి ఆచార్య ఎస్. సత్యనారాయణ, కమీషనర్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఎ.శ్రీదేవసేన, ఐ.ఎ.ఎస్, తెలంగాణా కౌన్సిల్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యదర్శి ఆచార్య శ్రీరామ్ వెంకటేష్, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, ఆచార్య సి.హెచ్.సంజీవ రెడ్డి, ఆచార్య వి. రవీందర్, ఆచార్య కే. లక్ష్మా రెడ్డి, ఆచార్య ఆర్.మల్లికార్జున రెడ్డి, ఆచార్య ఎన్.బీప్రసాద్, ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య బి. సురేష్ లాల్, ఆచార్య జి.హనుమంత్, ఆచార్య జి. సమ్మయ్య, ఆచార్య ఎం.సదానందం, ఆచార్య టి. మనోహర్, ఆచార్య ఎస్.ఎం. రెడ్డి పాల్గొంటారని తెలంగాణా సైన్సు కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి తెలిపారు.

# కే.యూలో పలు ఇన్విటేడ్ లెక్చర్స్, ప్రజెంటేషన్‌లతో దూసుకెళ్తున్న సైన్స్ కాంగ్రెస్

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

మూడు రోజుల తెలంగాణా సైన్సు కాంగ్రెస్ :2025. రెండవ రోజు వివిధ సెమినార్ హాల్ లో జరిగిన కార్యక్రమాలు: తెలంగాణా సైన్సు కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి వెల్లడించారు కామర్స్ విభాగ సెమినార్ హాల్ లో ఇన్విటెడ్ లెక్చర్ లు 5, ఓరల్ ప్రజెంటేషన్ లు 8, సెనెట్ హాల్ లో ఇన్విటెడ్ లెక్చర్ లు, విమెన్ సైంటిస్ట్ మీట్ లు 3, యంగ్ సైంటిస్ట్ మీట్ లు 3, ఆడిటోరియంలో 1 తీమతిక్ సెషన్, సైన్సు ఎగ్జిబిషన్, ఫిజిక్స్ విభాగ సెమినార్ హల లో ఇన్విటెడ్ లెక్చర్‌లు 4, ఓరల్ ప్రజెంటేషన్‌లు 11,పోస్టర్ ప్రెజెంటేషన్‌లు 7, గణిత శాస్త్ర విభాగ సెమినార్ హల్ లో ఇన్విటెడ్ లెక్చర్ లు 3, ఓరల్ ప్రజెంటేషన్ లు 10, పోస్టర్ ప్రెజెంటేషన్ లు 6, కెమిస్ట్రీ విభాగ సెమినార్ హాల్ లో ఇన్విటెడ్ లెక్చర్ లు 2, ఓరల్ ప్రజెంటేషన్ లు 10, పోస్టర్ ప్రెజెంటేషన్ లు 8, ఫార్మసీ సెమినార్ హాల్ లో ఇన్విటెడ్ లెక్చర్ లు 23 ఓరల్ ప్రజెంటేషన్ లు 4, పోస్టర్ ప్రెజెంటేషన్ లు 4, ఫార్మసీ మినీ సెమినార్ హాల్ లో ఇన్విటెడ్ లెక్చర్ లు 2, ఓరల్ ప్రజెంటేషన్ లు 4, పోస్టర్ ప్రెజెంటేషన్ లు 5, జోయాలజీ విభాగ సెమినార్ హాల్ లో ఇన్విటెడ్ లెక్చర్ లు 2, ఓరల్ ప్రజెంటేషన్ లు 8, పోస్టర్ ప్రెజెంటేషన్ లు 10 జరిగినట్టు గా మొత్తం ఇన్విటెడ్ లెక్చర్ లు 23, ఓరల్ ప్రజెంటేషన్ లు58, పోస్టర్ ప్రెజెంటేషన్ లు 40 ఉనట్టు తెలిపారు.

# సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

**హైదరాబాద్,ఆగష్టు20(జై భీమ్ న్యూస్):**

సాదా బైనామాలపై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.. సాదా బైనామాలపై గతంలో విధించిన స్టే ఎత్తేస్తూ నిర్ణయం తీసుకుంది కోర్టు. హైకోర్టు తాజా నిర్ణయంతో ఇప్పటికే పెండింగ్ లో ఉన్న తొమ్మిదిన్నర లక్షల దరఖాస్తులకు ఊరట లభించనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 నవంబర్ 10 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించింది. ఆ తర్వాత సాదా బైనామాలపై స్టే విధించింది హైకోర్టు. సాదా బైనామాల అంశంపై బుధవారం విచారణ జరిపిన హైకోర్టు స్టే ఎత్తేస్తూ తీర్పు వెల్లడించింది. ఆర్ ఓ ఆర్ చట్టంలో సాదా బైనామా అంశాన్ని పొందుపర్చక పోవడంతో.. సుమారు తొమ్మిదిన్నర లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగులో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.ఇప్పుడు సాదాబైనామాలపై ఉన్న స్టే ఎత్తేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకోవడంతో గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు మోక్షం లభించనుంది. ఇదిలా ఉండగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సాదాబైనామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే 4 లక్షల సాదాబైనామాలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో సాదాబైనామాలు క్లియర్ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే సాదాబైనామాలపై హైకోర్టు స్టే ఉండటంతో ఈ అంశం పరిష్కారానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఉండేది. ఇప్పుడు కోర్టు తీర్పుతో సాదాబైనామాలను క్లియర్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని చెప్పాలి.

## సంపాదకీయం

# పేదలపక్షపాతి.. జస్టిస్ సుదర్శన్ రెడ్డి

ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడంతో ఎన్నిక అనివార్యం అయ్యింది. బలాబలాలు గమనిస్తే ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం లాంఛనమే కానుంది. ఎందుకంటే ఎన్‌డిఎ కూటమికి తగినంత బలం ఉంది. అయితే ఇక్కడ అభ్యర్థుల గుణగణాలు, వారి వ్యక్తిత్వం పరిశీలిస్తే ఇద్దరూ వజ్రం తునకలే. వారివారి రంగాల్లో వారు తమ నిజాయితీతో బతుకుతున్న వారే. ఇప్పటివరకు 16 ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాఠక్, జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా, శంకర్‌దయాళ్‌శర్మలు మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన అన్ని ఎన్నికల్లో ప్రతిపక్షాలు అభ్యర్థిని నిలబెట్టాయి. ప్రధానమంత్రిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత 2017లో తొలిసారి జరిగిన ఎన్నికలో అధికారపార్టీ అభ్యర్థి ఎం.వెంకయ్యనాయుడుపైన ప్రతిపక్షాలు గోపాలకృష్ణ గాంధీని నిలబెట్టాయి. 2022లో జరిగిన ఎన్నికలో జగదీప్‌ధన్‌ఖడ్‌పై కర్ణాటకకు చెందిన మార్గరెట్ అల్వాను రంగంలోకి దింపాయి. ఇప్పుడు తెలంగాణకు చెందిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేశాయి. ఈ మూడు ఎన్నికల్లో ప్రతిపక్షాల నుంచి దక్షిణాదివారే అభ్యర్థులు కావడం విశేషం.ఈ పోటీ ఎలా ఉన్నా..ఎవరు గెలిచినా విభిన్న వ్యక్తిత్వాల కలగిన ఇద్దరు వ్యక్తుల గుణగణాలను తెలుసుకునే అవకాశం కలిగింది.ప్రధానంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయ కోవిదుడు. నిక్కచ్చిగా,నిర్మొహమాటంగా ఉండే వ్యక్తి. ఆయన సుప్రీం న్యాయమూర్తిగా ఇచ్చిన తీర్పులను పరిశీలిస్తే ఇది అర్థం అవుతుంది. జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి దేశంలో పేరొందిన ప్రగతిశీల న్యాయకోవిదుడు. ఆయన సుదీర్ఘ కాలం న్యాయ వ్యవస్థలో ఎన్నో హోదాల్లో పనిచేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం ధైర్యంగా పోరాడారు. అంకుమించి పేదల పక్షపాతిగా పేరుంది. ఆయన రాసిన తీర్పులను చదివితే పేదలకు అనుకూలంగా ఎలా వ్యవహరించారు, రాజ్యాంగాన్ని, ప్రాథమిక హక్కులను ఎలా రక్షించారన్నది తెలుస్తుంది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వెంకయ్యనాయుడు తర్వాత పోటీ చేస్తున్న రెండో తెలుగు వ్యక్తిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నిలవనున్నారు. జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి 1946 జులై 8న రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయశాస్త్రంలో పట్టా పొంది అదే సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి వద్ద జూనియర్‌గా చేరారు. హైదరాబాద్ సిటీ- సివిల్‌కోర్టు, హైకోర్టుల్లో న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించారు. 1988-90 మధ్య హైకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాదిగా సేవలందించారు. 1990లో సుమారు ఆరు నెలలపాటు- కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గానూ పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి న్యాయ సలహాదారుగా, స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995 మే 2న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబరు 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2007 జనవరి 12 నుంచి 2011 జులై 7 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలందించారు. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా నియమితులయ్యారు. ఆనాటి గోవా సిఎం పణిక్కర్ ఏరికోరి సుదర్శన్ రెడ్డిని లోకాయుక్తకు నియమించారు. ఓ రకంగా సుదర్శన్ రెడ్డి నిజాయితీ కారణంగానే ఈ పదవి దక్కింది. ప్రస్తుతం ఐఏఎంసీ శాశ్వత ట్రస్టీగా, బీసీ కులగణన అధ్యయన కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మానవ హక్కుల పరిరక్షణకు పెద్దపీట వేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పలు కీలక తీర్పులు వెలువరిం చారు. ఛత్తీస్‌గఢ్‌లో తీవ్రవాదులను ఎదుర్కోవడానికి ఏర్పడిన సల్వాజుడుంను నిషేధిస్తూ తీర్పు ఇచ్చారు. మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన లక్ష్యంగా ఈ తీర్పు వెలువరించారు. ఆర్మీ వైద్య కళాశాలలో పదవీ విరమణ పొందిన సైనికులు, సైనిక సిబ్బంది వితంతువుల పిల్లలకు అడ్మిషన్‌లు నిరాకరించడం చెల్లదని, దీనివల్ల అణగారిన వర్గాలకు న్యాయం జరగదన్నారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షించడంలో భాగంగా... న్యాయమూర్తులపై ఆరోపణలతో వచ్చే ప్రజాప్రయోజన పిటిషన్‌లను అనుమతించ రాదని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తిగా ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి నేతృత్వం వహిస్తూ అసైన్డ్ భూసేకరణపై కీలకమైన తీర్పు వెలువరించారు. అసైన్డ్ భూములకు భూసేకరణ చట్టం కింద చట్టబద్ధమైన పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పటి వరకు ఉప రాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే రాజీనామా చేశారు. ఈ హఠాత్పరిణామం, ఇప్పటి వరకూ ఒక రాజ్యాంగ హోదాగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి పదవి విలువపై చర్చకు దారితీసింది. మరో రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల కమిషన్ పనితీరుపై దాదాపు నెలరోజులుగా వర్షాకాల సమావేశాలు స్తంభించిపోయాయి. ప్రజల ఓట్లనే కొల్లగొడుతున్నారంటూ ప్రతిపక్షాలు వీధి ఆందోళనలకు దిగాయి. ఈ పరిస్థితుల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీకి నిలబెట్టేందుకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఎంపిక చేసింది. గెలుపోటములతో నిమిత్తం లేకుండా ఈ పోటీని సైద్ధాంతిక పోరుగా మార్చేందుకు, తమ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తమ నిర్ణయం దోహదపడుతుందని ఆ కూటమి నేతలు భావిస్తున్నట్లు- కనపడుతోంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గతంలో నిజాయితీతో నడిచిన న్యాయకోవిదుడు. సుదర్శన్‌రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న నాలుగున్నరేళ్ల కాలంలో అప్పటి యూపీఏ ప్రభుత్వ నిర్ణయాలు చాలా వాటిని తప్పుపట్టారు. సహజవాయువు ప్రజలకు చెందుతుంది. దాన్ని వెలికితీసే కాంట్రాక్టర్ రిలయన్స్ కావచ్చు కాని దాని ధర ప్రభుత్వం నిర్ణయించాల్సిందేనని విస్పష్టంగా తీర్పు చెప్పిన బెంచ్‌లో ఆయన ఉన్నారు. విదేశీ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని తిరిగి రప్పించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక నేరస్థులపై ప్రభుత్వం మెతకగా వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. వారిపై దర్యాప్తు చేసేందుకు సిట్‌ను నియమించాలని ఆదేశించారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లను ఆదివాసీలతోనే తుదముట్టించేందుకు ఏర్పర్చిన సల్వాజుడుంను రాజ్యాంగ వ్యతిరేకమని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి సంచలన తీర్పు ఇచ్చారు. సామాన్యులను, ముఖ్యంగా చదువు రాని అమాయక ఆదివాసీ యువతను హింసాకాండకు పాల్పడేందుకు ప్రోత్సహించకూడదని, ఇలాంటి అనైతిక మార్గాలను రాజ్యాంగ విలువలు అనుమతించబోవని ఆయన విస్పష్టీకరించారు. మొత్తంగా ఇప్పుడుసుదర్శన్ రెడ్డి వ్యక్తిత్వం, అతని తీర్పుల గురించి ప్రజలు తెలుసుకునే అవకాశం వచ్చింది. ఓ రకంగా ఇది సుదర్శన్ రెడ్డ ఔన్నత్యాన్ని వెలుగులోకి తీసుకుని వచ్చే ఎన్నికగా చూడాలి.

# నిజాంసాగర్ 16 గేట్లు ఎత్తివేత

**కామారెడ్డి,ఆగష్టు20(జై భీమ్ న్యూస్):**

కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో 16 గేట్లను పైకి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నట్లు- నీటిపారుదల శాఖ ఈఈ సాలోమన్ తెలిపారు. బుధవారం సాయంత్రానికి ఎగువ ప్రాంతాల నుంచి సాగర్‌లోకి 71,200 క్యూసెక్కుల వరద వచ్చి చేరడంతో 12, 16, 20 గేట్లు-, 7, 8, 1 గేట్లను ఎత్తి 1,00600 క్యూసెక్కుల నీటిని మంజీరా నదిలోకి వదులుతున్నట్లు- చెప్పారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులు (17.802 టీ-ఎంసీలు) కాగా.. ప్రస్తుతం 1403 అడుగులు (15.612 టీ-ఎంసీలు)గా నమోదు అయినట్లు- అధికారులు తెలిపారు.

# రాధాకృష్ణన్ ఎంపికలో ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన పాత్ర

### మోడీ ఏకపక్ష నిర్ణయాలపై కన్నేసిన సంఘ్



**న్యూఢిల్లీ,ఆగస్ట్20(జై భీమ్ న్యూస్):**

మోడీ ప్రధాని అయిన తరవాత బిజెపిలో ఉన్న సీనియర్లను ఒక్కొక్కరినే తప్పిస్తూ తనకు ఎదురులేకుండా చేస్తూ పోతున్నారు. 11 ఏళ్లుగా అదే సాగింది. వాజపేయి - అద్వాణీ తరానికి చెందిన వారందరినీ తప్పించిన తీరును చూశాం. అంతెందుకు అద్వానీనే తప్పించాడు. ఇలా గురుభక్తిని ప్రకటించుకున్నారు. రామ్‌నాథ్ కోవింద్ కాకుండా తొలిసారే అద్వానీని రాష్ట్రపతిగా నిలిపే అవకాశం వచ్చినా తెలివిగా వ్యవహరించారు. దీంతో అద్వానీ రక్తం ధారపోసిన పార్టీలోనే చులకనకు గురయ్యారు. రాజ్యాంగ పదవిని అనుభవించే అవకాశం లేకుండా పోయింది. లేకుంటే మాజీ రాష్ట్రపతిగా అయినా అద్వానీ ఉండేవారు. ఇలా మురళీమనోహర్ జోషి లాంటి వారినికూడా పక్కన పెట్టేశారు. అలాగే వెంకయ్యనాయుడును కూడా ఉపరాష్ట్రపతిని చేసి, ఆయనను కూడా బిజెపికి దూరం చేశారు. ఉపరాష్ట్రపతి కావడంతో తల్లిలాంటి పార్టీకి దూరం అయ్యానని ఇటీవల వెంకయ్యనాయుడు ఆవేదన చెందారు. తాజా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాజ్‌నాథ్‌సింగ్‌ను నిలబెడతారని ప్రచారం జరిగింది. దీంతో రాజ్‌నాథ్‌ను కూడా తప్పించే ఎత్తుగడ మొదలయ్యిందని అనుకున్నారు. కానీ అనూహ్యంగా ఆర్‌ఎస్‌ఎస్ రంగంలోకి దిగినట్లుగా కనిపిస్తోంది. ఈ మధ్య మోడీ కొంత దూకుడుగా వ్యవహరిస్తూ, ఆర్‌ఎస్‌ఎస్‌తో పనేముందన్న రీతిలో సాగారనే విమర్శలు వచ్చాయి. దీంతో 75 ఏళ్ల వ్యవహారంతో మోహన్ భగవత్ ఒక ఝలక్ ఇచ్చారు. అలాగే తెరవెనక కష్టపడుతున్న ఆర్‌ఎస్‌ఎస్‌ను కాదని సాగడం కష్టమని సంకేతాలు ఇచ్చారు. ఈక్రమంలో జగదీప్ దన్‌ఖడ్ స్థానంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి పదవికి నరేంద్రమోదీ ప్రభుత్వం ఎంపిక చేయడం చూస్తుంటే ఆర్‌ఎస్‌ఎస్ బలంగా తనముద్ర వేసిందని అనుకోవాలి. మామూలుగా అయితే తనకు నచ్చిన,నమ్మిన బంటును నియమించుకోవడం మోదీ అలవాటు చేసుకున్నారు. అయితే ఇటీవలి కాలంలో కీలకమైన పదవుల్లో ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారిని నియమించి, ఆ సంస్థను సంతృప్తిపరిచే ప్రయత్నాలను మోదీ చేయడం మారుతున్న పరిస్థితులకు నిదర్శనం. బీజేపీకి వారి అండదండలు అవసరం లేదని పార్టీ అధ్యక్షుడు జగత్‌ప్రకాశ్ నడ్డా గత ఏడాది అన్నప్పుడున్న పరిస్థితులు వేరు. ఇప్పుడున్న పరిస్థితులకూ తేడా కనిపిస్తోంది. అందుకే అనివార్యంగా ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం ఉన్న రాధాకృష్ణన్ను ఎంపిక చేయక తప్పలేదు. ఓ రకంగా చెప్పాటంలే మోడీ నిరంకుశ విధానాలను గమనిస్తూ వచ్చిన ఆర్‌ఎస్‌ఎస్ మెల్లగా రంగంలోకి దిగందన్న ప్రచారం కూడా ఉంది. రేపటి బిజెపి అధ్యక్ష ఎన్నికల్లో కూడా ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన భూమిక పోషిస్తుందనడంలో సందేహం లేదు. ఇకపోతే రాధాకృష్ణన్ కూడా సామాన్య వ్యక్తి కాదు. ఆయన తన 16 సంవత్సరాల వయసులో ఆర్‌ఎస్‌ఎస్‌కు అంకితమయ్యారు. 'సంఘ్' తిరుప్పూర్ టౌన్ సంఘ చాలక్‌గా తర్వాత జిల్లా సంఘ్ చాలక్‌గా పనిచేసిన తర్వాత 1974లో ఎమర్జెన్సీకి ముందు జనసంఘ్‌లో చేరారు. 1980లో భారతీయ జనతా పార్టీ ఏర్పడ్డప్పుడు రాధాకృష్ణన్ అటల్ బిహారీ వాజపేయికి సహాయకుడుగా ఉన్నారు. బీజేపీ భావజాలానికి ఆయన నిబద్ధత తిరుగులేనిది. తమిళనాడులో 19 వేల కిలోమీటర్ల పాటు- యాత్ర చేసి తమిళనాడులో బీజేపీ అంటే రాధాకృష్ణన్ అననట్లుగా పార్టీకోసం కృషి చేశారు. 1998లో రాధాకృష్ణన్ పోటీ- చేసిన కోయంబత్తూర్ నియోజకవర్గంలో ప్రచారం చేసేందుకు బీజేపీ నేత లాల్ కృష్ణ ఆద్వాణీ వచ్చినప్పుడే ఆయన పాల్గొనాల్సిన ఎన్నికల సభలోనూ, ఇతర ప్రాంతాల్లోనూ బాంబులు పేలి 85 మంది మరణించారు. ఒక పత్రికా విలేఖరికి ఇంటర్వ్యూ ఇవ్వడం వల్ల ఆద్వాణీ కోయంబత్తూర్‌కు ఆలస్యంగా వచ్చారు. ఆయనకుస్వాగతం పలికేందుకు రాధాకృష్ణన్ విమానాశ్రయానికి రావడంతో కోయంబత్తూరుకు వెళ్లలేదు. వారిద్దరూ సకాలంలో సభకు చేరుకుని ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో బాంబు పేలుళ్లను బట్టి అర్థంచేసుకోవచ్చు. సంఘ్‌ను రాధాకృష్ణన్ కోయంబత్తూర్‌లో బలోపేతం చేసినందుకే తీవ్రవాదులు ఆ ప్రాంతాన్ని ఎంచుకున్నారనేది స్పష్టమయింది. ఆ ఎన్నికల్లో కోయంబత్తూర్‌లో హిందూ ఓటర్లు సంఘటిత మై రాధాకృష్ణన్ అఖండ మెజారిటీతో గెలిచారు. ఈ క్రమంలో పరిణామాలను గమనిస్తే రాధాకృష్ణన్‌ను ఎంపిక చేయడంలో ఆర్‌ఎస్‌ఎస్ ముందున్నదన్నది స్పష్టం అయ్యింది. అందుకేనేమో మోడీ ఇటీవల తరచూ మోహన్ భగవత్ బాటలో నడుస్తున్నారు. నాగపూర్ ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటలో మోదీ తన ప్రసంగంలో ఆర్‌ఎస్‌ఎస్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇదంతా కూడా ఆర్‌ఎస్‌ఎస్‌ను కాదని ఏమీ చేయలేరన్న సంకేతాలు బలంగా వస్తున్నాయి. అందుకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుల ఎంపికలో కూడా ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం పనిచేసింది. రేపటి పార్టీ అధ్యక్ష ఎన్నికపైనా ఈ ప్రభావం ఉంటుంది.

# ఢిల్లీలో అనూహ్య ఘటన

### సిఎంకు వినతిపత్రం ఇచ్చినట్లే ఇచ్చి దాడి
### సిఎం రేఖాగుప్తా చెంపపై కొట్టినయువకుడు
### దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సిఎం అతిషి

**న్యూఢిల్లీ,ఆగస్ట్20(జై భీమ్ న్యూస్):**

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ యువకుడు దాడి చేశాడు. బుధవారం ఉదయం సివిల్ లైన్స్‌లోని సిఎం అధికారిక నివాసంలో జరిగిన జన్ సున్వై కార్యక్రమంలో ఈ ఘటన జరిగినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వర్గాలు తెలిపాయి. నిందితుడిని సంఘటనా స్థలం నుండి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడు మొదట ముఖ్యమంత్రికి ఫిర్యాదుగా ఒక పత్రాన్ని అందజేసి, ఆపై ఆమెపై దాడి చేసినట్లు- బిజెపి నాయకుడు ఒకరు తెలిపారు. సిఎం రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేందర్ యాదవ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఈ సంఘటనను దురదృష్టకరం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి మొత్తం ఢిల్లీకి నాయకత్వం వహిస్తున్నారని ఆయన అన్నారు. ఢిల్లీ సిఎం భద్రతను కూడా యాదవ్ ప్రశ్నించారు. ఈ సంఘటన మహిళల భద్రతను కూడా బహిర్గతం చేస్తుంది. ఢిల్లీ సిఎం సురక్షితంగా లేకపోతే, ఒక సామాన్యుడు లేదా సాధారణ మహిళ ఎలా సురక్షితంగా ఉంటారు? అని దేవేందర్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలు అతిషి బుధవారం ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ లో పోస్టు చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు-లేదని అతిషి అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడి అత్యంత ఖండించదగినది. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు, నిరసనలకు చోటు ఉంటుంది. కానీ హింసకు చోటు లేదు. నిందితులపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. ముఖ్యమంత్రి పూర్తిగా సురక్షితంగా ఉన్నారని ఆశిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

# ఢిల్లీ సిఎంపై దాడి కేసు

### రాజ్‌కోట్‌కుచెందిన వ్యక్తిగా గుర్తింపు

న్యూఢిల్లీ,ఆగస్ట్20(జై భీమ్ న్యూస్):దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ వ్యక్తి దాడి చేయడం సంచలనం రేపింది. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు అతడిని గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన రాజేశ్ భాయ్ ఖిమ్జీ భాయ్ సకారియాగా (41) గుర్తించారు. గుజరాత్‌లోనూ అతడిపై దర్యాప్తు ముమ్మరం చేసిన అధికారులు దాడికి గల కారణాలు తెలుసుకొనే పనిలో పడ్డారు. ఈసందర్భంగా అతడి కుటుంబసభ్యులను విచారిస్తున్నారు. ముఖ్యమంత్రిపై సకారియా ఎందుకు దాడి చేశాడనే విషయంపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. నిందితుడి బంధువు జైల్లో ఉన్నాడని, అతడిని విడుదల చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేసేందుకు ముఖ్యమంత్రి అధికారిక నివాసానికి వచ్చినట్లు- వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన వ్యవహారం ప్రస్తుతం కోర్టులో పెండింగులో ఉందని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. అయితే, వీటిని పోలీసులు ధ్రువీకరించాల్సి ఉంది.మరోవైపు గుజరాత్‌లో నిందితుడి తల్లిని ప్రశ్నించిన అధికారులు, ఆమె నుంచి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. కుమారుడు దిల్లీ సీఎంను కలిసేందుకు వెళ్లిన విషయం తనకు తెలియదని ఆమె చెప్పినట్లు- సమాచారం. అతడు జంతు ప్రేమికుడని, ఇటీవల వీధి శునకాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో అసంతృప్తిగా ఉన్నాడని పేర్కొన్నట్లు- తెలుస్తోంది. అయితే, అతడి మానసిక పరిస్థితి బాగా లేదని, గతంలోనూ ఓసారి దిల్లీకి వెళ్లి వచ్చాడని పోలీసులకు వివరించినట్లు సమాచారం. ఇదిలాఉంటే, దిల్లీ సివిల్ లైన్స్‌లోని సీఎం అధికారిక నివాసంలో బుధవారం ఉదయం 'జన్ సున్‌వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై రాజ్‌కోట్ వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. కొన్ని పేపర్లను సీఎంకు అందించిన తర్వాత అతడు గట్టిగా అరుస్తూ సీఎంపై దాడి చేసినట్లు- ప్రత్యక్ష సాక్షులు మీడియాకు వెల్లడించారు. ఈ ఘటనను భాజపా సహా విపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి.

# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

**హైదరాబాద్,ఆగస్ట్20(జై భీమ్ న్యూస్):**

రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు- పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువు కోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ- నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందోని రేవంత్ వెల్లడించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో భాగంగా 30 కోట్లు- ఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్‌స్ట్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు 400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు- పలువురు ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో హైదరాబాద్ కు ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సి ఉంది.. మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ- పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కాబట్టి, వరిజిబాల్ సిటీ-ని గోల్డెన్ సిటీ- చేయాలంటే మూసీ ప్రక్షాళన చేసి తీరాలి.. మనకు నదుల ప్రక్షాళన అవసరం.. గంగా, యమున, సబర్మతి నదులను ఆయా రాష్టాలు ప్రక్షాళన చేశాయి.. మనం కూడా మూసీని ప్రక్షాళన చేసుకోవాలన్నారు. పేదల కోసం స్థలాలు వెతకమని మంత్రులకు చెబుతున్నా.. వారికి ఇల్లు కట్టి ఇద్దాం.. సొంత ఇల్లు కళ నెరవేరాలంటే నగరం విస్తరించాలి.. మూసీ విస్తరించాలి.. రాత్రుళ్ళ అక్కడ బిజినెస్ నడవాలి.. నైట్ ఎకానమిని మూసీలో సృష్టించాలని రేవంత్ రెడ్డి సూచించారు. అయితే, గత ముఖ్యమంత్రుల దూరదృష్టితో హైదరాబాద్ కి అనేక అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. మన వాళ్ళు ఒక్క రోజు పని చేయకపోతే అమెరికా కుప్పకూలిపోతుంది. కాగా, తెలంగాణ రైజింగ్ 2047 అంటు-న్నాం.. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ ఎదగాలని చెప్పుకొచ్చారు. ఇక, సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం ఇచ్చే రిజిస్ట్రేషన్ శాఖ బంగారు గుడ్డు పెట్టె- బాతు.. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి ఆదాయం తెచ్చి పెడుతున్న వారిని దొంగలుగా చూస్తున్నారు.. అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రభుత్వం మీది.. మీకు వసతులు కల్పించడం వల్ల మంచి పేరు వస్తుంది.. 144 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు- చేస్తున్నాం.. 2034లో ప్రపంచం హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా చూడడానికి రావాలి.. అన్ని విభాగాలు అక్కడి నుంచే పని చేయాలని వెల్లడించారు. ఇక, జూన్ 2వ తేదీ లోపు 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు పూర్తి చేయాలి.. కేవలం 8 నెలల్లోనే అపర్ణ కన్‌స్ట్రక్షన్ వారు ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణం పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

# పెండింగ్ సమస్యల సాధన కోసం ఈ నెల 23న చలో హైదరాబాద్




**జై భీమ్‌న్యూస్, హన్మకొండ**

మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరిన యూఎస్పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకులు చావ రవి, ఎన్ .తిరుపతి,టి. లింగారెడ్డి, హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉపాధ్యాయ సంఘాలు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూ.ఎస్. పి. సి) ఆధ్వర్యంలో మూడంచల పోరాట కార్యక్రమాలలో చివరిది అయిన మహా ధర్నా కార్యక్రమాన్ని హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ఈనెల 23న చేయబోయే ధర్నాను జయప్రదం చేయాలని యు ఎస్ పి సి రాష్ట్ర నాయకులు చావ రవి,టి. లింగారెడ్డి, ఎన్.తిరుపతిలు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదనీ, చాలా సహనంతో సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం దృష్టికి అనేకమార్లు తీసుకువచ్చిన కూడా, మంత్రివర్గ ఉప సంఘం పేరుతో, అధికారుల కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ వస్తున్నదన్నారు. కామన్ సర్వీస్ రూల్స్ లేకుండా గత ప్రభుత్వాల వలెనే ప్రస్తుత ప్రభుత్వం కూడా తాత్సారం చేస్తున్నదనీ, దీనివలన అనేక ఖాళీలు ఏర్పడి విద్యావ్యవస్థ నిర్వీర్యమయే స్థితి రాష్ట్రంలో నెలకొని ఉన్నదన్నారు. పెండింగ్ బిల్స్ సంవత్సరాల తరబడి మంజూరుకు నోచుకోవడం లేదనీ ,నెలకు 700 కోట్లు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదన్నారు.చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఐదు డిఏలు పెండింగ్ లో ఉన్నాయనీ, పిఆర్సి గడువు ముగిసి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఎటువంటి స్పందన లేదనీ, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాల సమస్యలు సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉంటూ వస్తున్నాయన్నారు.ఉద్యోగుల,పెన్షనర్ల నగదు రహిత వైద్యచికిత్స కోసం చర్యలు చేపడుతామని చెప్పినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓపిఎస్ ఇవ్వమని చివరికి కోర్టు చెప్పిన ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ చాలా అంశాలను విద్యకు సంబంధించి,ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించి పొందుపరిచింది. 20 నెలల కాలం గడిచినను వాటి అమలుకు పూనుకోవడం లేదన్నారు. ఇలాంటివి 31 సమస్యలను యూ.ఎస్. పి. సి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ ప్రభుత్వానికి అనేకమార్లు ప్రాతినిధ్యము చేసింది. అనేక సందర్భాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి, మంత్రివర్గ ఉపసంఘం దృష్టికి ఈ సమస్యలను తీసుకువెళ్లినను ఏమాత్రం స్పందన లేదు. కావుననే అనువార్యమైన పరిస్థితులలో ఈ మహా ధర్నాకు పూనుకోవడం జరిగిందన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనియెడల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఏఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ, శ్రీనివాస్ రెడ్డి, టీపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆర్. రమేష్, జి. ఉప్పలయ్య, బి. శ్రీరామ్, తాటికాయల కుమార్, కే. శ్రీనివాస్, పి సుజన్ ప్రసాద్, ఏ. గోవిందరావు, ఏం. ఏ బాసిత్, కే భోగేశ్వర్, ఏం దామోదర్, పి మనోజ్, కే. రవిచందర్, బి రవీందర్, టీ తావు, పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చర్ల గ్రామంలో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి





**ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవడం అభినందనీయం**

**కుల, మత పార్టీలకతీతంగా గ్రామస్తులు కలిసి ఉండాలి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హాసన్ పర్తి మండలం ముచ్చర్ల గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కాజీపేట ఏసిపి పింగిళి ప్రశాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాన్ని వాడుకోవడం ద్వారా గ్రామంలో ప్రశాంత వాతావరణం ఉంటుందని అన్నారు, కుల, మత, రాజకీయ పార్టీలకతీతంగా గ్రామస్తులంతా కలిసిమెలిసి ఉండాలని, మద్యనిషేధం కోరుతూ గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిగా అరికట్టడంలో గ్రామ అభివృద్ధి కమిటీ, యువత చేసిన కృషి అభినందనీయమని, మిగతా గ్రామాలు కూడా ముచ్చర్ల గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ విషయంలో గ్రామస్థులకు పోలీస్ శాఖ ప్రతినిత్యం అండగా ఉంటుందని అన్నారు. గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వెంటనే పోలీస్ వారికి సమాచారం అందిస్తే తక్షణమే దోషులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ముచ్చర్ల గ్రామంలో శాంతి భద్రత పరిరక్షణ కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న గ్రామ పోలీస్ అధికారి నాగపూరి యాదగిరి గౌడ్ ను ఈ సందర్భంగా ఏసీపీ మరియు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాసన్ పర్తి సీఐ చేరాలు, ఎస్సై రవికుమార్, సిద్దయ్య, కాంగ్రెస్ నాయకులు దేవరకొండ అనిల్ కుమార్, గ్రామస్తులు కూడా మాజీ చైర్మన్ సంఘంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, పెద్ది ఇంద్రసేన రెడ్డి, మాదూరి మనోహర్, మండల రవీందర్, చల్ల వెంకటేశ్వర్ రెడ్డి సుర ప్రతాప్, దామెర శ్యామ్, సారయ్య, మూర్తి అయ్యగారు, మాట్టడ సాంబయ్య, ప్రతాప్, జితేందర్, సాంబరాజు, పులిగారి రాజేష్, సుర ప్రమోద్, రాము యాదవ్, కంచనకుంట్ల మల్లారెడ్డి, సుధాకర్ రెడ్డి, రావుల యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు విచారణ

**నేడు విచారణ చేపట్టనున్న ఉన్నత న్యాయస్థానం**

**హైదరాబాద్,ఆగష్టు20(జై భీమ్ న్యూస్):**

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై కెసిఆర్ పిటిషన్‌ను హైకోర్టు విచారణక స్వీకరించింది. కమిషన్ నివేదికను రద్దు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావులు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కూడా అందులో సవాలు చేశారు. ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, జస్టిస్ ఘోష్ కమిషన్‌ను పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేసే రాజకీయ వ్యూహంలో భాగంగా కమిషన్ నియామకం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని పిటిషన్లలో పేర్కొన్నారు.

## తెలంగాణలో మద్యం దుకాణాలకు టెండర్లు

**హైదరాబాద్,ఆగష్టు20(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో మద్యం దుకాణాల ఆశావాహులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల టెండర్ల దరఖాస్తుకు ఆబ్కారీ శాఖ బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే, దరఖాస్తుల ఫీజు కూడా భారీగా పెంచేసింది. దరఖాస్తు పీజు రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంచినట్లు- పేర్కొంది. వచ్చే రెండేండ్ల కాల పరిమితి 2025 డిసెంబర్ నుంచి 27 నవంబర్ వరకుకి కి సంబంధించి లాటరీ పద్దతి ద్వారా మద్యం దుకాణాల లైసెన్సులను ఎంపిక చేయనుంది. మద్యం దుకాణాల కేటాయింపులో గౌడ్‌లకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పించనుంది. మద్యం దుకాణాలకు 6 శ్లాబ్‌లలో ఎ-కై-÷-సజ్‌శాఖ లైసెన్స్‌లు జారీ చేయనుంది.

## ఎసిబికి పట్టుబడ్డ అటవీశాఖ ఉద్యోగి

**సూర్యాపేట,ఆగష్టు20(జై భీమ్ న్యూస్) :**

కోదాడలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అటవీశాఖ ఉద్యోగి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. బుధవారం జరిగిన ఈ దాడులకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. కోదాడలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా పని చేస్తున్న వెంకన్న చెట్ల వ్యాపారి నుంచి రూ. 20 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో ఏసీబీని ఆశ్రయించాడు బాధితుడు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు రూ. 20 వేలు లంచం తీసుకుంటు-ండగా వెంకన్నను రెడ్ హ్యాండెడ్ గా పట్టు-కున్నారు. వెంకన్నను అదుపులోకి తీసుకున్న అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నల్గొండ రేంజ్ ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర ఆధ్వర్యంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో సోదాలు నిర్వహించారు అధికారులు.

## డాక్టర్. గుండా రాజేష్ కుమార్‌కి ఓ.యూ పీ.హెచ్డీ పట్టా ప్రధానం



**జై భీమ్ న్యూస్, హైదరాబాద్**

ప్రభుత్వ జూనియర్ కళాశాల హనుమకొండలో లైబ్రేరియన్‌గా నిధులు నిర్వహిస్తున్న డాక్టర్ గుండా రాజేశ్వర్ కుమార్ కి ఉస్మానియా యూనివర్సిటీలో పీ. హెచ్.డి ప్రధానం చేశారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 84వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ మరియు వైస్ ఛాన్సలర్ కుమార్ ములుగరమ్ చేతుల మీదుగా పీ. హెచ్. డి,డిగ్రీ అందుకున్నారు. డాక్టర్ రాజేశ్వర్ ఉస్మానియా యూనివర్సిటీలోని లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో " మేనేజ్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్ రిసోర్సెస్ వీస్ ఆ వీస్ ఎన్లిస్ట్ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు అకాడమిక్ లైబ్రరీస్ ఇన్ తెలంగాణ ఎ స్టడీ" అనే అంశంపై సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ సైన్స్ ప్రొఫెసర్ మురళీకృష్ణ గారి పర్యవేక్షణలో తన పరిశోధనను పూర్తి చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్ శ్రీనివాసరావు, ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీధర్, యాకుబ్, జ్యోతిర్మయి, సాంబశివయ్య, రాజకుమార్ అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## పంట బీమా చెల్లింపుల్లో ఆలస్యం రైతుల సమస్యలపై పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**జై భీమ్ న్యూస్, న్యూఢిల్లీ**



ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద రైతులకు రావలసిన పంట బీమా డబ్బులు ఆలస్యంగా అందుతున్నాయని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రస్తావించారు. ఈ ఆలస్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎం.పీ తెలిపారు. పి.ఎం. ఫ్.బి. వై కింద రైతులకు గత మూడు సంవత్సరాలుగా ఎంత మొత్తంలో డబ్బులు బకాయిగా ఉన్నాయో, ఆలస్యం జరిగినప్పుడు రైతులకు వడ్డీ ఇచ్చారా లేదా, భవిష్యత్తులో ఇలాంటి జాప్యం జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటారనే అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ఎం.పీ వివరణ కోరారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ రామనాథ్ ఠాకూర్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2016 నుంచి ఇప్పటివరకు 1.89 లక్షల కోట్లలో 1.85 లక్షల కోట్లు చెల్లించారని, ఇంకా 3,249.70 కోట్లు బకాయిగా ఉన్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో ఎక్కువ మొత్తంలో డబ్బులు బకాయిగా ఉన్నట్లు తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి గ్రీవెన్స్ కమిటీలు, ఫిర్యాదుల కోసం హెల్ప్‌లైన్ 14447, ఆన్‌లైన్ పోర్టల్ ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. అలాగే ఆలస్యంగా చెల్లించినప్పుడు 12% వడ్డీ ఇవ్వాలనే నిబంధన ఉందని మంత్రి తెలిపారు. ఖరీఫ్ సీజన్ మొదలవుతున్న తరుణంలో రైతుల ఆందోళనలు కొనసాగుతున్నాయని, ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని ఎంపీ డా. కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కమలాపూర్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గూడూరు పల్లె దవఖాన పరిధిలో గల నేరెళ్ల గ్రామంలో నేడు వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ప్రత్యేక వైద్య శిబిరాన్ని డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓపి 59 మంది చూసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. అనుమానిత జ్వర పీడితులకు ఆర్ డి టి, బిఎస్ పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లె దావకాన డాక్టర్ మాధవి, హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణారెడ్డి, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్స్, ఆశా కార్యకర్తలు మొదలైన వారు పాల్గొన్నారు.

# బతుకమ్మకుంట సుందరంగా మారాలి





### త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్న హైడ్రా కమిషనర్ ఏ. వి రంగనాథ్

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

దసరా పండగ దగ్గరపడుతోంది. బతుకమ్మ ఉత్సవాలకు సమయం ఆసన్నమౌతోంది. అంతకు ముందే బతుకమ్మ కుంట సర్వాంగా సుందరంగా సిద్ధం కావాలని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ సూచించారు. బతుకమ్మ కుంట చెరువు నిర్మాణం పూర్తయ్యిందని.. ఆ పరిసరాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాల్సినవసరం ఉందన్నారు. బతుకమ్మ కుంట చెరువు అభివృద్ధి పనులను హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా అనుకున్నట్టు.. చెరువు చుట్టూ పాత్‌వే.. నీడనిచ్చే చెట్ల పెంపకం.. ప్రజలు సేదదీరేలా కూర్చునేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. చెరువు ఇన్‌లెట్ – ఔట్‌లెట్‌లు సరిగ్గా ఉండేలా చూడాలని సూచించారు. ఇటీవల వర్షాలు పడినప్పుడు వరద నీరు అక్కడ ఉన్న కాలనీలు, బస్తీలను ముంచెత్తకుండా.. నేరుగా బతుకమ్మ కుంటలోకి చేరడాన్ని ప్రత్యక్షంగా చూశామని.. చెరువు నిండిన తర్వాత కిందకు వెళ్లేందుకు కూడా ఎక్కడా ఆటంకాలు లేకుండా చూడాలన్నారు.

**బతుకమ్మకుంట ఓ నమూనా కావాలి..**

వరద నివారణతో పాటు.. భూగర్భ జలాలు పెంపొందించడం.. పర్యావరణ పరిరక్షణకు బతుకమ్మ కుంట ఒక నమూనా కావాలని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ సూచించారు. ఇటీవల కేంద్ర బృందాలు వచ్చి చెరువును సందర్శించిన సందర్భంగా జాతీయ స్థాయిలో ఇది ఒక నమూనా అంటూ కితాబివ్వడాన్ని ప్రస్తావిస్తూ.. అందరి అంచానాలకు అనుగుణంగా దీనిని తీర్చిదిద్దాలని.. అక్కడ పనులను పర్యవేక్షిస్తున్న అధికారులకు సూచించారు. బతుకమ్మను ప్రతిబింభించేలా చెరువు మధ్యలో ఏర్పాటు చేయాలన్నారు. చెరువు చుట్టూ అందమైన మొక్కలతో పాటు.. ఆహ్లాదకర వాతావరణం ఉండేలా చూడాలి. పెద్దలు వచ్చి సేదదీరే విధంగా గుమ్మటాలు నిర్మించాలని.. అలాగే హైజెనిక్‌గా రెస్టు రూంలుండేలా చూడాలన్నారు. బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. చెరువును కాపాలాకాసే సెక్యూరిటీ అక్కడ ఉండేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# మహిళలు కుట్టు మిషన్ శిక్షణలో మెలకువలను నేర్చుకోవాలి





**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

ఆత్మకూరులో మహిళా కుట్టు శిక్షణా కేంద్రాన్ని సందర్శించి శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ హనుమకొండ: మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు నైపుణ్య శిక్షణ అభివృద్ధి కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, కుట్టుకు సంబంధించిన మెలకువలను శిక్షణ కాలంలో నేర్చుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో మండల మహిళా సమాఖ్య ద్వారా నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ శిక్షణ కేంద్రం ద్వారా ఎంతమంది శిక్షణ పొందుతున్నారని, కుట్టు శిక్షణలో ఎలాంటి యంత్రాలను వినియోగిస్తున్నారని కలెక్టర్ శిక్షణ పొందుతున్న మహిళలను అడిగారు. దీనిపై మహిళలు స్పందిస్తూ కుట్టు శిక్షణ కేంద్రంలో 45 మంది మహిళలు కుట్టుకు సంబంధించిన మెలకువలను నేర్చుకుంటున్నామని, వివిధ రకాల దుస్తుల కుట్టుకు అధునాతన కుట్టు మిషన్ల ద్వారా శిక్షణ ద్వారా నేర్చుకుంటున్నట్లు బదులిచ్చారు. శిక్షణా కేంద్రంలో మహిళలు కుట్టు మిషన్ల ద్వారా కుడుతున్న విధానాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. టెక్స్టైల్ పార్కులో ఉపాధి అవకాశం వచ్చినా రాకున్నా స్వయం ఉపాధి ద్వారా సొంత కాళ్లపై నిలబడే అవకాశం లభిస్తుందన్నారు. గ్రామాలలో సొంతంగా కుట్టు ను ఏర్పాటు చేసుకుని ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు. కుట్టు మిషన్ల కొనుగోలుకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టాలని డిఆర్డిఓ మేన శ్రీనుకు కలెక్టర్ సూచించారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్**

ఆత్మకూరులో పురోగతిలో ఉన్న పలు ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. ఇండ్ల నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను అధికారులు, లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. ఇండ్ల నిర్మాణానికి ఇసుక, కంకర, సిమెంటు, ఇటుకలు, స్టీల్, తదితర సామగ్రి ఎక్కడ నుండి, ఎంతెంత రేట్లకు తెచ్చుకుంటున్నారని లబ్ధిదారును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి గురించి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, డిపిఎం రాజేంద్రప్రసాద్, ఏ.పీ.ఎం సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు బోధన పద్ధతిని మార్చుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
### జెడ్. పి.ఎస్. ఎస్. పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**జై భీమ్ న్యూస్ వరంగల్**

ఉపాధ్యాయులు బోధన పద్ధతిని మార్చుకొని విద్యార్థులకు మెరుగైన విద్య బోధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ నగరంలోని సుందరయ్య నగర్ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. సుందరయ్య నగర్ జెడ్.పి.ఎస్. ఎస్.పాఠశాలలో ఉపాధ్యాయుల విద్యార్థుల ఎఫ్ ఆర్ సి హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల తెలుగు ఇంగ్లీష్ హిందీ భాషల పఠన సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించి, విద్యార్థులు సక్రమంగా చదవకపోవడంపై సంబంధిత ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బోధన పద్ధతులను మార్చుకోవాలని, అందుకుగాను ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో వసతులు, విద్యార్థుల ఆహార మెను, వంటగదిని పరిశీలించారు. రోజువారి మెనూ పక్కగా అమలు చేయాలన్నారు. విద్యార్థుల నుండి భోజనం నాణ్యత పై ఫీడ్బ్యాక్ తీసుకొని వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెనూ పక్కగా అమలు చేయాలన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత



పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని, అందరూ విద్యార్థులు యూనిఫామ్ ధరించి పాఠశాలకు వచ్చేలా చూడాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. అధికారులచే నిరంతరం ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని ఏదైనా లోపం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న రెండు గదుల మరమ్మతులకు చర్యలు చేపట్టాలని డీఈఓ ను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డీఈఓ జ్ఞానేశ్వర్,



తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



## ఆరోగ్య కేంద్రం, ఇందిరమ్మ ఇండ్లు, కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి





**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, కేజీబీవీ పాఠశాల, స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో పలు రికార్డులను తనిఖీ చేసి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను గురించి వైద్యాధికారులు సిబ్బందిని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఎల్కతుర్తి లో పురోగతిలో ఉన్న పలువురు లబ్ధిదారులకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థినులకు వండిన భోజన పదార్థాలను పరిశీలించారు. విద్యార్థినులతో అదనపు కలెక్టర్ మాట్లాడి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి తహసీల్దార్ ప్రసాద్ రావు ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవిబాబు, పలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దామెరలోని మహిళా కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలోని దామెర కుట్టు శిక్షణ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా కుట్టు శిక్షణ కేంద్రం ట్రైనర్స్, కుట్టు శిక్షణలో మెలకువలు నేర్చుకుంటున్న మహిళలతో కలెక్టర్ మాట్లాడారు. కుట్టు శిక్షణ కేంద్రం గురించిన వివరాలను నిర్వాహకులు, అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కుట్టు శిక్షణ కేంద్రం ద్వారా ఇప్పటివరకు ఎంతమంది మహిళలు శిక్షణ పొందారని, కుట్టు శిక్షణలో నైపుణ్యాభివృద్ధిని ఎలా పెంపొందిస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. శిక్షణానంతరం ఉపాధి అవకాశాలను గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుట్టు శిక్షణలో నైపుణ్య అభివృద్ధిని సాధించాలని మహిళలకు సూచించారు. శిక్షణానంతరం ఉపాధి అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. మహిళా కుట్టు శిక్షణ నైపుణ్య అభివృద్ధి కేంద్రం ఆవరణలో కలెక్టర్ మొక్క నాటి నీళు పోశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, సెర్ఫ్ అడిషనల్ డిఆర్డివో వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కల్పన, డిపిఎం రాజేంద్రప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పెండింగ్ ట్రాఫిక్ చలాన్లు జమచేయకుంటే వాహనం సీజ్


**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వ్యక్తిగత వాహనాలపై పెండింగ్‌లో వున్న ట్రాఫిక్ చలాన్లు వాహనదారులు చెల్లించని పక్షంలో వాహనాన్ని సీజ్ చేస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ వాహనదారులకు హెచ్చరించారు. ఈ పెండింగ్ చలాన్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ కొరడాఝూ లిపిస్తూ ఓ ప్రకటన చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోజు,రోజుకి పెరిగిపోతున్న వాహనాల సంఖ్యతో పాటు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహానాలను నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికమవడంతో పోలీసులు తీసుకుంటున్న చర్యలను అతిక్రమించి వాహనదారులు వాహనాలను నడుపతున్నారు. దీనితో పోలీసులు ట్రాఫిక్ నిబందనలు అతిక్రమించిన వాహనదారులపై ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానంలో పోలీసులు ట్రాఫిక్ జరిమానాలు విధించడం జరుగుతొంది. విధించిన ట్రాఫిక్ జరిమానాలను సైతం వాహనదారులు సకాలంలో జరిమానాలను చెల్లించకుండా అలసత్వం వహించడం ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 1,27,194 వాహనలపై మొత్తం 11,71,094 చలాన్లు పెండిరంగ్‌లో వుండగా, వీటి మొత్తం సూమారు 33 కోట్ల 28 లక్షల రూపాయల్లో మొత్తం వాహనదారులు చెల్లించాల్సి వుంది. ఇందులో వరంగల్ ట్రాఫిక్ పరిధిలో 3,35,450 చలాన్లు, కాజీపేట ట్రాఫిక్ పరిధిలో 3,60,423, హన్మకొండ ట్రాఫిక్ పరిధిలో 2,73,770 చలాన్లు పెండింగ్‌లో వున్నాయి. మిగితా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం2,01,451 చలాన్లు పెండింగ్ వున్నాయని. ప్రసుత్తం జరిమానాలు చెల్లించని వాహనాల సంబంధించిన పూర్తి వివరాలు పోలీస్ కంప్యూటర్ డాటా బెస్‌లో నమోదు కాబడ్డాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. పెండిరగ్ ట్రాఫిక్ చలాన్లను క్లియర్ చేసేందుకుగాను ఇకపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక తనీఖీలు నిర్వహించడం జరుగుతుందని. పోలీసుల తనిఖీ సమయాల్లో పెండిరగ్‌లో వున్న ట్రాఫిక్ చలాన్లను వాహనదారులు జమచేయాల్సి వుంటుందని. ఇకపై ఎవరైన పెండిరగ్ చలాన్లు చెల్లించకుండా రోడ్లపై వస్తే ప్రస్తుతం నగరంలో అన్ని కూడళ్ళల్లో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ నంబర్ ప్లెట్ రికగ్నైషన్ కెమెరాల అధారంగా వాహనదారుడు ప్రయాణించే మార్గంలోని పోలీస్ ట్యాబ్‌లకు సమచారం వెళ్ళడం ద్వారా పోలీసులు మీ వాహనాలను రొడ్డుపై నిలిపివేసి జరిమానాలు క్లియర్ చేయడం జరుగుతుందని లేని పక్షంలో వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్లకు తరిలించడం జరుగుతుందని, కావున వాహనదారులు తమ వాహనాలపై వున్న ట్రాఫిక్ జరిమానాలను త్వరితగతంగా చెల్లించాలని పోలీస్ కమిషనర్ వాహనదారులకు సూచించారు.




## నిరుపేదలకు ఆపదలో ఆదుకుంటున్నా పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి

ఆనందం వ్యక్తం చేస్తున్న సామాన్య ప్రజలు



**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా పరిగి మండలం రాపోలు గ్రామానికి చెందిన కుమ్మరి వీరప్పకి అనారోగ్యరీత్యా ఆపరేషన్ ఉండటంతో, ఈ విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా లక్ష రూపాయ ఎల్‌ఓసి మంజూరు చేసి, ఈరోజు మంజూరు పత్రం ఇచ్చారు. అనంతరం లబ్ధిదారుడు వీరప్ప ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో ఆపరేషన్ కోసం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎంతో సహకారం అందించారని, ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ ఆపదలో ఆదుకుంటున్నందుకు మీకు ఎంతో రుణపడి ఉంటామని, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు పెళిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరిగి మండల కోశాధికారి ఇశ్వరాచారి, పిఎసిఎస్ డైరెక్టర్ రవికుమార్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రవాండ్ల మాణిక్యం, నాయకులు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.


## కీర్తి నగర్ పి.హెచ్.సి ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**జై భీమ్ న్యూస్ వరంగల్**

గీసుకొండ మండలం కీర్తి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్సీలోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్‌ను పరిశీలించారు. ప్రతిరోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల స్టోర్ రూమ్ లో స్టాక్ వివరాలను తనిఖీ చేసి మందుల గడువు తేదీలను పరిశీలించారు. పారాసెటమాల్ మందు అధికంగా ఉండడం పై ఫార్మసీ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అవసరం మేరకే మందుల ఇండెంట్ తెప్పియాలన్నారు. ప్రతి మందు ఈ ఔషధం ప్రకారమే రోగులకు అందించాలన్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి మరింతగా పరిశుభ్రంగా ఉంచాలని, స్క్రాప్ ను వెంటనే తొలగించుటకు చేయుటకు చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందించాలని తద్వారా ప్రజల్లో ప్రజా వైద్య సేవలపై నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు. హాస్పిటల్ కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని సూచించారు. కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డీఈఓ జ్ఞానేశ్వర్, మెడికల్ ఆఫీసర్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

## భద్రకాళి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న తెలుగు విశ్వవిద్యాలయం వీసీ



**వరంగల్ జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ఆచార్య వెలుదండ నిత్యానంద రావు కుటుంబ సమేతంగా భద్రకాళి దేవాలయాన్ని సందర్శించారు. ఆయన వెంట వరంగల్ జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న , అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ గంపా సతీష్, సునంద, ధర్మకర్త తొనుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్ తదితరులు ఉన్నారు.

## గిన్నిస్రికార్డుల్లో ఆవిష్కరణ ఆంధ్ర

**అమరావతి,ఆగస్ట్20(జై భీమ్ న్యూస్):**

ఏపీలో నిర్వహించిన 'ఆవిష్కరణ ఆంధ్ర' కార్యక్రమం గిన్నిస్ రికార్డు సృష్టించింది. ఆన్‌లైన్‌లో 24 గంటల్లో అత్యధిక మంది పారిశ్రామికవేత్తలు పేర్లు నమోదు చేసుకున్నారు. 1.67 లక్షల మంది దరఖాస్తు చేసుకోవడంతో ప్రపంచ రికార్డు లభించింది. రికార్డు సర్టిఫికేట్‌ను గిన్నిస్ బుక్ ప్రతినిధులు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు అందించారు. ఆవిష్కరణ ఆంధ్రపై నేతలు, పారిశ్రామికవేత్తలు ప్రతిజ్ఞ చేశారు.

## యూరియా సక్రమ పంపిణీకి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలి






**జై భీమ్ న్యూస్ వరంగల్**

జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు. జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు కేటాయింపు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని, యూరియా సక్రమ పంపిణీకి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అధికారులు, వ్యవసాయ అధికారులు, ఎరువుల కంపెనీల ప్రతినిధులు, డీలర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియాను జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు అవసరం మేరకు కేటాయించడం జరిగిందన్నారు. యూరియా సక్రమంగా పంపిణీలో వివిధ ఎరువుల కంపెనీల ప్రతినిధులు, ఎరువుల డీలర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు. రెవెన్యూ పోలీస్ వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో సక్రమ పంపిణీ జరిగేలా చూడాలని, పంపిణీలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ముఖ్యంగా వ్యవసాయ అధికారులపై గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ఉన్న యూరియా నిల్వలను నిజాయితీగా అవసరం ఉన్న రైతులకే పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు అనవసరంగా యూరియాను నిల్వ ఉంచుకో వద్దని అవసరం ఉంటేనే యూరియాను తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కేంద్రాల వద్ద ఎక్కువమంది రైతులు గుమ్మి గుడి ఉండకుండా ప్రణాళిక బద్ధంగా ప్రతిరోజు ప్రతి మండలంలో 3 గ్రామాల రైతులకు యూరియా అందించేలా ముందస్తుగా టోకెన్లు అందజేసి, యూరియా పంపిణీ సమయంలో రైతులకు పంటల ఆరోగ్య దీపిక కార్డులలో పంపిణీ చేసిన యూరియా వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాల వద్ద ఎక్కువమంది రైతులు వస్తున్న నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ ద్వారా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. యూరియాకు బదులు నానో యూరియా యొక్క ప్రాముఖ్యతను వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అందుకుగాను వివిధ ఎరువుల కంపెనీల ప్రతినిధులు, జిల్లాలోని 650 డీలర్ల వద్ద నానో యూరియా అందుబాటులో ఉంచుకుంటూ రైతులకు అవగాహన కల్పిస్తూ వినియోగించేలా ప్రోత్సహించాలన్నారు. ప్రగతిశీల రైతులకు నానో యూరియా లాభాల గురించి వివరిస్తూ వారి ద్వారా సామాన్య రైతులలో నానో యూరియా వాడకంపై చైతన్యం కల్పించాలన్నారు. యూరియా సక్రమ సరఫరా లో భాగంగా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యంగా యూరియా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డి సి ఓ నీరజ, డిపిఓ కల్పన, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, వివిధ ఎరువుల కంపెనీల ప్రతినిధులు, ఎరువుల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో కాల్ సెంటర్ ఏర్పాటు: కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**జై భీమ్ న్యూస్ వరంగల్**

18004253424 టోల్ ఫ్రీ, 0870-2530812 9154252936 ఫోన్ నెంబర్లకు సంప్రదించండి. జిల్లాలో యూరియా కొనుగోలు, ఇతర సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కాల్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సౌకర్యం ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ 18004253424 టోల్ ఫ్రీ నెంబర్, 0870-2530812 9154252936 ఫోన్ నెంబర్లు జిల్లాలోని ప్రతి ఎరువుల విక్రయ దుకాణాల వద్ద ప్రదర్శించడం జరుగుతుందని, యూరియా కొనుగొలు ప్రక్రియ, ఇతర సమస్యలను పై నంబర్లకు సంప్రదించి పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఏ.టీ.సీ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్




**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

ఐ.టి.ఐ / అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ (ఏ.టీ.సీ)లలో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో పలు ప్రభుత్వ ఐటిఐలలో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, అధికారులతో కలిసి విడుదల చేశారు. ఐటిఐ/ఏటీసీలలో అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఈ నెల 28 దరఖాస్తులకు ఆఖరి తేదీ అని కాజీపేట ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, హనుమకొండ ఐటిఐ ప్రిన్సిపల్ సక్రు, వరంగల్ ప్రిన్సిపల్ వేణు వెల్లడించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఐటిఐ లో పలు కోర్సులకు అర్హులు అని పేర్కొన్నారు. అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్స్ హనుమకొండ, కాజీపేటలో ఉన్నాయని తెలిపారు. ప్రతి ఏటిసిలో కోర్సులు ఉన్నాయని, వీటిలో 172 సీట్లు ఉన్నాయన్నారు. ఐటిఐ/ ఏటీసీలలో ప్రవేశాలకు సంబంధించి సెర్ప్ సీఈవో దివ్య, ఎడ్యుకేషనల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ మేన శ్రీను, ఉపాధి శిక్షణ శాఖ ఆర్డిడి సీతారాములు, ఇతర అధికారులతో పాటు జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.



# తెలంగాణకు 50వేల మెట్రిక్ టన్నుల యూరియా

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రం వ్యాప్తంగా వర్షాలు పడు తుండటంతో యూరియా కోసం పరుగులు పెడుతున్నారు. అయితే, యూరియా కొరత సమస్యాత్మకంగా మారింది. గతంలో మాదిరిగా కేటాయింపులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం యూరియా ను సరఫరా చేయకపోవ డం, కోటాలో నెలనెలా కోతలు విధిస్తుండటంతో రైతులకు నిరీక్షణ తప్పడం లేదు. అయితే, తాజాగా.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది. వారం రోజుల్లో యూరియా కష్టాలు తొలగిపోనున్నా యని తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలో ఈ ఏడాది 1.15కోట్ల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేశారు. ఎరువులను అధికంగా వాడే పత్తి దాదాపు లక్ష్యం మేరకు, మొక్కజొన్న విస్తీర్ణం కంటే అధికంగా సాగు చేస్తున్నారు. దీంతో యూరియాకు డిమాండ్ ఏర్పడింది. చాలా ప్రాంతాల్లో యూరియా కొరతతో రైతులు దుకా ణాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో యూరియా కొరత కారణంగా రైతులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో యూరియా కోసం తెల్లవారుజామున మూడు గంటల నుంచే రైతులు క్యూ లైన్‌లో నిలబడుతున్నారు. మహబూబాబాద్‌లో జోరు వర్షంలోనూ యూరియా కోసం రైతులు క్యూలైన్లలో వేచి ఉంటున్న పరిస్థితి. మరోవైపు వరంగల్ జిల్లా కానాపురం మండలం బుధరావుపేట, మహబూబాబాద్ జిల్లా గూడూరులో యూరియా సరఫరా చేయాలంటూ రైతులు పెద్ద ఎత్తున రోడ్డెక్కారు. యూరియా కోసం ప్రధాన జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. యూరియా కోసం ఆందోళన చేస్తున్న రైతులకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మద్దతు ప్రకటించారు. రైతుల ఇబ్బందులపై స్పందించని అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. యూరియా వచ్చేస్తుంది..డిమాండ్ కు సరిపడా యూరియాను తెప్పించేందుకు కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరుపుతుంది. ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే రెండు సార్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏడు సార్లు కేంద్రానికి లేఖలు రాశారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. అదేవిధంగా డిమాండ్ కు సరిపడా యూరియాను రాష్ట్రానికి సరఫరా చేసేలా తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణంలో ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల యూరియా పోరాటం ఫలించినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రానికి ఈ వారంలో 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరాకు కేంద్ర రసాయనాలు ఎరువుల శాఖ ఆమోదం తెలిపింది. కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్‌మెంట్ ప్రారంభమైంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు వెళ్లాయి. యూరియా కొరత పై పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేసి తెలంగాణ రైతాంగం యూరియా కష్టాలపై దేశానికి తెలిసేలా చేసిన ఎంపీలకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల అభినందనలు తెలిపారు.



# కేం.యూలో రెండవ రోజు ఉత్సాహంగా కొనసాగుతున్న తెలంగాణా సైన్సు కాంగ్రెస్ 2025







**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కాకతీయ విశ్వవిద్యాలయ గోల్డెన్ జూబిలీ ప్రారంభం తో పాటు ప్రతిష్టాత్మక తెలంగాణా సైన్సు కాంగ్రెస్ 2025 చాల ఉత్సాహంగా మొదలైంది, ఉదయం నుంచే వివిధ సెమినార్ హాల్ లు, విభాగాలు అతిధులు, పరిశోధకులు, సైన్సు కాంగ్రెస్ బాధ్యుల తో హడావుడి గా ఉన్నాయి, వివిధ విభాగాలు అతిధులు, విద్యార్థులు తో, విషయ నిపుణులు, శాస్త్ర వేత్తలతో బిజీగా ఉన్నాయి, ప్రధాన కార్యక్రమం యూనివర్సిటీ ఆడిటోరియం లో విద్యార్థులు తమ తమ సైంటిఫిక్ ఎక్సిబిషన్ లు నిర్వహించారు, వారి వారి ఎగ్జిబిట్ లు ఆకర్షించు కున్నాయి, ప్రభుత్వ పాటశాల బొల్లికుంట, వేలేరు, తెలంగాణా గురుకుల పాటశాల విద్యార్థులు తో పాటు పలు పాటశాల ల విద్యార్థులు పాల్గొన్నారు, మాదక ద్రవ్యాల వినియోగం తో మానవ శరీరం లో వచ్చే మార్పులు, శరీర భాగాల పై పడే ప్రతికూల ప్రభావాలు వివరించారు, అదే విధంగా విధ్యుత్ అవసరం, చార్జింగ్ లేకుండా, సోలార్ శక్తి తో నడిచే యంత్రాలు, ట్రాఫిక్ నియంత్రణ లో తీసుకోవలసిన జాగ్రత్తలు, చంద్రయాన్ -3 నమూనా, మర యంత్రం, స్మార్ట్ సిటీ, వాతావరణ కాలుష్యం పర్యావరణ ప్రభావం, సాంప్రదాయ/సంప్రదాయేతర ఇందన వనరుల వినియోగం లాంటి వి అందరిని ఆకట్టుకున్నాయి, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమం లో మహిళా శాస్త్రవేత్తలు హైదరాబాద్, ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్యశాల ఆచార్య గీతా కే. వేముగంటి, హైదరాబాద్, "కేన్సర్ పురోగతిలో చిన్న ఎక్స్‌ట్రాసెల్యులర్ వెసికుల్స్ పాత్ర" పై క్లుప్త సమాచారం తెలిపారు, చిన్న ఎక్స్‌ట్రాసెల్యులర్ వెసికుల్స్ ట్యూమర్ కణాల మధ్య సమాచార మార్పిడిలో కీలక పాత్ర పోషిస్తాయి, ఇది కేన్సర్ వేగంగా పెరగడానికి దోహదపడుతుంది. ఈ వెసికుల్స్ ఇమ్యూన్ సిస్టమ్‌ను తప్పించుకునే విధంగా పని చేసి, కేన్సర్ సెల్స్ రక్షణ పొందేలా చేస్తాయి. వీటి పై ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలి అన్నారు. హైదరాబాద్ ఐ.ఐ.సి.టి ఆచార్యులు డాక్టర్ సుంకర వర్ధిరెడ్డి మనోరమ ఏ సోజర్న్ థాట్ బేకేం ఏ వే అఫ్ లైఫ్ మాట్లాడుతూ ఓ వ్యక్తి లేదా సమూహం తాత్కాలికంగా ప్రారంభించిన జీవన ప్రయాణం, అది క్రమంగా వారి జీవిత విధానంగా మారిన విశేష కథనాన్ని ప్రతిబింబిస్తుంది అని,. ఈ ప్రయాణం వ్యక్తిగత అభివృద్ధి, సామాజిక సేవ, లేదా సాంస్కృతిక మార్పులవైపు దారి తీసిన మార్గాన్ని వివరించగలదు అని, తాత్కాలిక ఉద్దేశంతో ప్రారంభమైన ఈ ప్రయాణం, కాలక్రమేణా జీవన విలువలు, దృష్టికోణం మార్చే జీవనశైలిగా స్థిరపడినది అని అన్నారు, హైదరాబాద్ డి.ఆర్.డి.ఓ శాస్త్ర వేత్త టి.వెంకట మణి ఎంబెడెడ్ వ్యవస్థలలో వస్తున్నా ఆధునిక పోకడలను వివరించారు, అదే విధంగా యంగ్ సైంటిస్ట్ ల తో జరిగిన మీట్ లో యంగ్ సైంటిస్ట్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ డాక్టర్ రామచంద్ర రావు ఎల్లా మాటల్డుతూ క్వాంటం డాట్స్ పై, సౌర పాటలా పై, వైద్య రంగం లో క్వాంటం కంప్యూటింగ్ పై విద్యార్థులు తో ముఖాముఖీ నిర్వహించారు, అదే విధంగా హైదరాబాద్ ఎన్.జి.ఆర్.ఐ శాస్త్ర వేత్త హర్షిత్ రెడ్డి గంగుల అరుదైన భూ మూలకాలు పై విద్యార్థులు అడిగిన ప్రశ్నలు సమాధానాలు ఇచ్చారు, వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ సైంటిస్ట్ బి డాక్టర్ ఫణికాంత్ జోగం ప్రోటీన్ మార్పిడి పై విద్యార్థుల సందేహాలు నివృత్తి చేసారు, బౌతిక శాస్త్ర విభాగం లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య ఎస్.శ్రీనాద్ అయస్కాంత పదార్థాలు రోజువారీ వినియోగం, ఉపయోగాలు వివరించారు, ఈరోజు ఫార్మసీ కళాశాలలో జరిగినటువంటి తెలంగాణ అకాడమీ సైన్స్ కాంగ్రెస్ మరియు కాకతీయ యూనివర్సిటీ సంయుక్తంగా రెండవ రోజు నిర్వహించిన సెమినార్ కు చైర్మన్గా ఆచార్య జానపు రెడ్డి కృష్ణవేణి ప్రిన్సిపాల్ మరియు హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మసీ ఆచార్య సిద్ధివిరేశం హాజరయ్యారు, ఈ సెమినార్కు ప్రముఖ వైద్యుడు ఆచార్య డాక్టర్ వి చంద్రశేఖర్ సూపరిండెంట్ ఆఫ్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ములుగు వారు మాట్లాడుతూ జీవన ప్రమాణాలు లైఫ్ ఎక్స్పెక్టెన్సీ 1950 సంవత్సరంలో 46 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల వరకు పెరిగింది. సైన్స్ అండ్ టెక్నాలజీ లో వచ్చిన అభివృద్ధి వలన మరీ ముఖ్యంగా అంట వ్యాధులను వివిధ పద్ధతుల ద్వారా అరికట్టడం సాధ్యమైనది. అయినప్పటికీ ప్రస్తుతం నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ అసంక్రమిక దీర్ఘకాలిక వ్యాధులు షుగర్, రక్తపోటు, గుండె జబ్బులు, వివిధ క్యాన్సర్లు వృద్ధాప్యంలో ఎక్కువైనాయి. తద్వారా పెరిగిన ఆయుర్దాయము నాణ్యత లోపించి సగటు మనిషికి మరియు సమాజానికి ఆర్థిక భారాన్ని పెంచుతున్నది. అందుకని దీర్ఘకాలిక వ్యాధులు లేనటువంటి జీవన ప్రమాణాలను పెంచుకోవలసిన ఆవశ్యకత ఎంతో ఉంది ముఖ్యంగా ఆరోగ్యకరమైన జీవనశైలినీ అలవరచుకోవాలి. అందులో భాగంగా ఆహార శైలి, వ్యాయామము, కండరాలను బలోపేతంగా ఉంచుకోవడం, బయోటెక్నాలజీ శాస్త్రీయ రీసెర్చ్ డెవలప్మెంట్, మైటోకాండ్రియా హెల్త్, స్టెమ్ సెల్ థెరపీ ఉపయోగాలు మొదలగు పాటించ తగు ప్రమాణాలను ఎంతో విపులంగా సామాన్యులకు సైతం అర్థమవురీతిలో వివరించారు. రెండో స్పీకర్ నిషిత్ గుప్త ఆచార్య బిట్స్ పిలాని బయలాజికల్ సైన్స్ యొక్క ప్రాముఖ్యతను క్లుప్తంగా వివరించారు, సెక్రటరీస్ సీనియర్ ప్రొఫెసర్ వై నరసింహారెడ్డి, ఆచార్య సమ్మయ్య డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ ఆచార్య జనపరెడ్డి కృష్ణవేణి గారు మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవ జీవితం సైన్స్ అండ్ టెక్నాలజీతో ముడిపడి ఉంది






**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

రెండవ రోజు తెలంగాణా సైన్సు కాంగ్రెస్ 2025లో భాగంగా రసాయన శాస్త్ర విభాగంలో నిర్వహించిన పూణె లోని నేషనల్ కెమికల్ లాబొరేటరీ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ రవీందర్.కొణతం, సహజ వనరులైన వృక్ష సంపద లో లభించే సంక్లిష్ట నిర్మాణమైన ఔషధాలను రసాయన ప్రయోగ శాలలో ఉత్పత్తి చేయు విధానం పై ప్రసంగించారు, ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ సదానందం. డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజనీరింగ్, డాక్టర్ కే.బిక్షాలు, ప్రిన్సిపాల్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ పర్యవేక్షణలో జరిగిన గెస్ట్ లెక్చర్ లో భాగంగా జేఎన్టీయూ సీనియర్ ప్రొఫెసర్ కామాక్షి ప్రసాద్ పాల్గొని క్వాంటాం కంప్యూటింగ్ ఇంజనీరింగ్ అండ్ ట్రాన్స్ఫర్మేషన్ అనే అంశం పైన సుదీర్ఘ చర్చ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అదేవిధంగా మరొక అంశం వైన్స్ ఆఫ్ స్పేస్పై గెస్ట్ లెక్చర్ డాక్టర్ బి.యన్ రామకృష్ణ ఐ ఎస్ టి ఆర్ ఎ సి ఇస్రో బెంగళూరు ప్రసంగించారు. రీసెర్చ్ ఆపర్చునిటీస్ ఆయన రోడ్ మ్యాప్ ఫర్ అడ్రెస్సింగ్ టెక్నికల్ జాబ్స్ ఏరో మెటీరియల్స్ అనే అంశంపై డాక్టర్ ఎన్ ఈశ్వరప్రసాద్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ రాధిక, డాక్టర్ బి మహేందర్,డాక్టర్ ఎండి అసిన్ ఇక్బాల్ మరియు ఇంజనీరింగ్ పిహెచ్డి స్కాలర్స్ అధ్యాపకులు విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

# మాఊరు రోడ్డు బాగు చెయ్యండి మహాప్రభూ





**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా దోమ మండలం అయినాపూర్ గ్రామంలో, దోమ అయినాపూర్ ప్రధాన రహదారి గా ఉన్న రోడ్డు వర్షానికి పెద్ద పెద్ద గుంతలుగా మారాయి. అయినాపూర్ గ్రామ స్థానికుడు బీ ఆర్ ఎస్ నాయకుడు పొట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ... ఇంతకు ముందు ఈ రోడ్డు గురించి అధికారులకు మా గ్రామస్తులు మేము చాలా సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని వాపోయారు. అలాగే ఈ రోడ్డు మధ్యలో 2, 3 సార్లు ఆర్టీసి బస్సు ఇరుక్కుపోయింది. అలాగే ఈ రోడ్డులో వరుసగా రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి, సంవత్సరం క్రితం మా గ్రామానికి చెందిన గార్లపల్లి కృష్ణ అనే వ్యక్తి కూడా రోడ్డు ప్రమాదంలో చనిపోవడం గ్రామాన్ని ఉలిక్కి పడిపోయేలా చేసింది. అంతే కాకుండా ఈ రోడ్డులో మండలానికి వెళ్లాలన్న ఈ రోడ్డు పరిస్థితి భయానికి గురిచేస్తున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి చొరవ తీసుకోవాలని స్థానికులు కూడా అన్నారు.

# కంప్యూటర్‌పై బేసిక్ ట్రైనింగ్ ప్రోగ్రాం

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అబివృద్ధి కేంద్రం లో ఆగష్టు 18, 19, 20 తేది ల మధ్య "బేసిక్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఆన్ ఎం.ఎస్.ఆఫీస్" అంశం పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో కాకతీయ విశ్వవిద్యాలయ ఉద్యోగులు పి.ప్రతాప్, పి.మల్లికార్జున్, ఎస్. మహర్షి, పి.అమరానాద్, ఎస్. దుర్గాప్రసాద్, ఎ.సంజయ్, డి.శ్రీనివాస్ పాల్గొని ప్రాధమిక అంశాలు నిపుణుల చే శిక్షణ పొందారు. రోజు వారి వ్యవహారాలలో వాటిని సమర్ధవంతంగా వీటితో ఎలా నిర్వహించాలి. పారదర్శకత, జవాబుదారి తనం పెంపులో వి.ఈ. ఈ.ఐ.ప్రాధాన్యత వివరించారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు వీరిని అబినందించారు.

## కే.యూ లో మూడు రోజులు కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో ట్రైనింగ్

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**


విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మానేజ్మెంట్ కళాశాల లో మూడు రోజుల కార్యశాల ఆగష్టు 28 నుంచి 30 ల మధ్య "డేటా డ్రివెన్ టీచింగ్ : బిజినెస్ అనలటిక్స్ అండ్ పవర్ బి.ఐ. ఫర్ ఎద్యుకేటర్స్ (డేటా డ్రైవన్ టీచింగ్ " బిజినెస్ ఎనాలిటిక్స్ అండ్ పవర్ బై ఫర్ ఎడ్యుకేటర్స్)" అనే అంశం పై నిర్వహిస్తునట్టు, దీనికి సంబందించిన గోడ పత్రిక వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం విడుదల చేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.అమరావేణి వెల్లడించారు, విశ్వవిద్యాలయ పరిధిలోని కామర్స్, బిజినెస్ మానేజ్మెంట్ బోధించు అధ్యాపకులు తమ పేర్లను, నియుమిత ఫీజు కళాశాల నాన్ యూనివర్సిటీ ఫండ్ లో చెల్లించి ఆగస్టు 26 వ తేది లోపు నమోదు చేసుకొని హాజరు కావచ్చు అని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమం లో డీన్ ఆచార్య రాజేందర్ కట్ల, పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు ఆచార్య పి.వరలక్ష్మి, ఆచార్య ఎస్. నరసింహ చారి, డాక్టర్ ఫణింద్ర కుమార్, సహాయ రిజిస్ట్రార్ పృథ్వీ రాజు వల్లాల పాల్గొన్నారు.

## కే.యూలో మూడు రోజులు కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో ట్రైనింగ్

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మానేజ్మెంట్ కళాశాల లో మూడు రోజుల కార్యశాల ఆగష్టు 28 నుంచి 30 ల మధ్య "డేటా డ్రివెన్ టీచింగ్ : బిజినెస్ అనలటిక్స్ అండ్ పవర్ బి.ఐ. ఫర్ ఎద్యుకేటర్స్ (డేటా డ్రైవన్ టీచింగ్ " బిజినెస్ ఎనాలిటిక్స్ అండ్ పవర్ బై ఫర్ ఎడ్యుకేటర్స్)" అనే అంశం పై నిర్వహిస్తునట్టు, దీనికి సంబందించిన గోడ పత్రిక వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం విడుదల చేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.అమరావేణి వెల్లడించారు, విశ్వవిద్యాలయ పరిధిలోని కామర్స్, బిజినెస్ మానేజ్మెంట్ బోధించు అధ్యాపకులు తమ పేర్లను, నియుమిత ఫీజు కళాశాల నాన్ యూనివర్సిటీ ఫండ్ లో చెల్లించి ఆగస్టు 26 వ తేది లోపు నమోదు చేసుకొని హాజరు కావచ్చు అని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమం లో డీన్ ఆచార్య రాజేందర్ కట్ల, పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు ఆచార్య పి.వరలక్ష్మి, ఆచార్య ఎస్. నరసింహ చారి, డాక్టర్ ఫణింద్ర కుమార్, సహాయ రిజిస్ట్రార్ పృథ్వీ రాజు వల్లాల పాల్గొన్నారు.

# హరిహరవీరమల్లు ఓటిటిలో క్లైమాక్స్‌లో కట్స్




పవన్ కల్యాణ్ తొలి పాన్ ఇండియా సినిమా 'హరి హర వీరమల్లు' ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ సినిమా థియేటర్ వెర్షన్‌లో కొన్ని మార్పులు చేసి ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చారు. థియేటర్‌లో ఈ సినిమా విడుదలైనప్పుడు ఇందులోని కొన్ని సన్నివేశాలపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. కొన్ని సీన్స్‌లోని వీఎఫ్ఎక్స్ విషయంలో మరింత శ్రద్ధ వహించాల్సిందని కామెంట్స్ వినిపించాయి. ఇప్పుడు ఆ సన్నివేశాలను ఓటీటీ- వెర్షన్‌లో తొలగించినట్లు- సమాచారం. ముఖ్యంగా గుర్రపు స్వారీ సన్నివేశం, పవన్ కల్యాణ్ బాణం గురిపెట్టే సీన్స్‌ను థియేటర్లో విడుదలైన తర్వాత మార్పులు చేశారు. అయితే ఓటీటీలో ఈ సన్నివేశాలను పూర్తిగా కట్ చేశారని నెటిజన్లు పేర్కొంటున్నారు. క్లైమాక్స్‌లోనూ కొన్ని మార్పులు చేసినట్లు- తెలుస్తోంది. అసుర హననం పాట తర్వాత పార్ట్2 ప్రకటనతో సినిమాను పూర్తి చేశారట. -క్లైమాక్స్‌లో వచ్చే బాబీదేవోల్ సంభాషణలు, కొన్ని యాక్షన్ సన్నివేశాలను కూడా తొలగించారట. మొత్తం మీద చిత్రబృందం దాదాపు 15 నిమిషాల ఫుటేజ్‌ను కట్ చేసి ఓటీటీలో విడుదల చేసినట్లు- తెలుస్తోంది. జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ మూవీ వన్‌మ్యాన్ షోగా పవన్ అభిమానులను ఆకట్టుకుంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీని రెండు భాగాలుగా తెరకెక్కించారు.

## సోషల్ మీడియా కామెంట్స్ పట్టించుకోను

**పరదా విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది**

సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోవడం మానేసినట్లు నటి అనుపమ పరమేశ్వరన్ కుండబద్దలు కొట్టారు. సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోను. నేను పరదా పోస్టర్స్ షేర్ చేసినప్పుడు కూడా కొందరు దీనికి నెగెటివ్ కామెంట్స్ పెట్టారు. 'అట్టర్ ఫ్లాప్ అవుతుంది' అన్నారు. ఆ వ్యాఖ్యలు మా సినిమాను నిర్ణయించలేవు. ఒకవేళ నిజంగానే ఇది ప్రేక్షకాదరణ పొందలేకపోయినా.. నేను ఒక మంచి సినిమా తీశాననే సంతృప్తి నాకు జీవితమంతా ఉంటుంది. ఆమె ప్రధాన పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన 'పరదా' ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను ఆమె పంచుకున్నారు. కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో ఇలాంటి కామెంట్స్ విని బాధ పడేదాన్ని. అనుభవం వచ్చే కొద్దీ ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయి. గతంలో ప్రతి పోస్ట్‌కు వచ్చిన కామెంట్స్ అన్నీ చదివేదాన్ని. ఇప్పుడు నేను చెప్పాలనుకున్న విషయం చెప్పేసి వదిలేస్తున్నా. ఎవరెన్ని మాటలన్నా మనం జీవితంలో ముందుకు వెళ్లాల్సిందే అని అర్థం చేసుకున్నప్పుడు ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయన్నారు. టిల్లు స్క్వేర్ తర్వాత నేను మాట్లాడే విధానంలోనూ మార్పు వచ్చింది. ఆ సినిమా విడుదలకు ముందు నాపై చాలా నెగెటివిటీ- వచ్చింది. రిలీజ్ అయ్యాక ప్రశంసలు వచ్చాయి. -ట్రైలర్ విడుదలయ్యాక నెగెటివిటీ- వస్తుందని తెలిసే ఆ పాత్రను ఎంపిక చేసుకున్నాను. అలాంటి రోల్స్‌ను అంగీకరించడమే ఒక సవాలు. వాటిని ఓకే చేయాలంటే ధైర్యం కావాలి. ఆ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ఎన్నో ఇబ్బందికర మైన ప్రశ్నలు అడిగారు. అలాంటి ప్రశ్నలు కేవలం మహిళలనే అడుగుతారు. హీరోలను ఎందుకు అడగరు?. వాళ్లకు వ్యూస్ రావడం కోసమే అలా ఇబ్బందికరమైన ప్రశ్నలు అడుగుతారు. వాటికి సమాధానాలు చెప్పలేకపోయానని తెలిపారు.






# బాహుబలి రీరిలీజ్ కోసం ఎదురుచూపు

భారతీయ సినీ చరిత్రలో సెన్సేషన్ సృష్టించిన సినిమా 'బాహుబలి'. ఇప్పటికీ ఆ మ్యాజిక్, ఆ ఎమోషన్ ఎక్కడ తగ్గలేదు. ఇప్పుడు అదే బాహుబలి సరికొత్త రూపంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రెండు భాగాలను కలిపి, కొత్త సన్నివేశాలు జోడించి రూపొందించిన ఈ స్పెషల్ వెర్షన్‌కు పేరు – 'బాహుబలి ది ఎపిక్'. అక్టోబర్ 31న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమాపై, అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రభాస్, రానాలతో ఇప్పటికే ఒక స్పెషల్ ఇంటర్వ్యూ కూడా షూట్ చేసినట్లు- టాక్ ఉంది. అనుష్క కూడా పాల్గొనబోతుందన్న వార్తలు వినిపిస్తున్న, ఆ విషయాన్ని టీమ్ కన్ఫర్మ్ చేయలేదు. కానీ ప్రస్తుతం అనుష్క హైదరాబాద్‌లో ఉన్నందున సెప్టెంబర్‌లో జరిగే ఈవెంట్స్‌లో ఆమె పాల్గొనడం ఖాయమనే అంచనాలు ఉన్నాయి. వీరితో పాటుగా రమ్యకృష్ణ, తమన్నా, సత్యరాజ్, సుదీప్, నాజర్ తదితర తారలతో కూడా వరుస స్పెషల్ ఈవెంట్లు-, ఇంటర్వ్యూలు ఎ÷-లాన్ చేస్తున్నట్లు- సమాచారం. ఈ మొత్తం షెడ్యూల్‌ను కార్తికేయ పర్యవేక్షణలో సిద్ధం చేసారని తెలుస్తోంది. ఇక ఈ బాహుబలి ఎపిక్ రిలీజ్ కోసం అభిమానుల్లో క్రేజ్ రోజురోజుకీ పెరుగుతోంది. సహజంగానే దీనికి భారీ ఓపెనింగ్స్ ఖాయమని టాక్ వినిపిస్తోంది. జక్కన్న రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబు సినిమా షూట్‌తో బిజీగా ఉన్నప్పటికీ, అక్టోబర్ రెండో వారం నుంచి పూర్తిగా బాహుబలి ప్రమోషన్లపై దృష్టి సారించనున్నాడు. ఇక నిర్మాత శోభు యార్లగడ్డ వరల్డ్ వైడ్ రిలీజ్ కోసం గ్రాండ్‌గా ఎ÷-లాన్స్ చేస్తున్నారట. ప్రీమియర్లతో మొదలయ్యే ఈ వేడుకలు అంతర్జాతీయ స్థాయిలో జరుగనున్నాయి. ఒకవేళ ఈ 'సింగిల్ పార్ట్ ఎపిక్ ఫార్ములా' సక్సెస్ అయితే, భవిష్యత్తులో పుష్ప, కెజిఎఫ్ వంటి బ్లాక్‌బస్టర్లు కూడా ఇదే రూట్ ఫాలో అయ్యే ఛాన్స్ ఉంది.

## ఫౌజీ నుంచి ప్రభాస్ లుక్ లీక్

**అలాంటివి షేర్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక**

హను రాఘవపూడి, ప్రభాస్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోన్న 'ఫౌజీ' సినిమా నుంచి ప్రభాస్ లుక్ లీకైంది. అందులో ఈ హీరో వింటేజ్ లుక్‌లో కనిపించడంతో అది క్షణాల్లో వైరలైంది. నెటిజన్లు దాన్ని తెగ షేర్ చేశారు. తాజాగా దీనిపై నిర్మాణ సంస్థ స్పందించింది. కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఈ సినిమా కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారని మాకు తెలుసు. చిత్రీకరణ సమయంలో సెట్స్ నుంచి ఓ ఫొటో బయటకు వచ్చిన విషయం మా దృష్టికి వచ్చింది. మీకు అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని ఇచ్చేందుకు మేం నిరంతరం కృషి చేస్తున్నాం. ఇలాంటి లీక్‌లు మా టీమ్ నైతికతను దెబ్బతీస్తాయి. అనధికారికంగా ఎవరైనా ఈ సినిమా ఫొటోలు షేర్ చేస్తే వారి ఖాతాలను తొలగించడమే కాకుండా సైబర్ నేరంగా పరిగణిస్తాం. వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇక 'ఫౌజీ' విషయానికొస్తే.. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో సిద్ధమవుతోంది. ప్రభాస్‌కు జంటగా సోషల్‌మీడియా స్టార్ ఇమాన్వీ నటిస్తున్నారు. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారు. 1940వ దశకంలో జరిగే కథగా.. మాతృభూమి ప్రజలకు న్యాయాన్ని అందించడానికి ఓ యోధుడు చేసే పోరాటంగా మూవీ రానుంది. వాస్తవ సంఘటనలకు కొంత ఫిక్షన్ జోడించి హను రాఘవపూడి ఈ కథను సిద్ధం చేశారు.

